A DYNAMIC FILM WEEKLY

చిత్రాంజలి

శుక్రవారం 07 మార్చి 2025

వెల: రూ.40/-


GEETHA ARTS DISTRIBUTIONS
MADDOCK FILMS
DINESH VIJAN PRESENTS
ఛావా
DUBBED IN TELUGU
DIRECTED BY LAXMAN UTEKAR
PRODUCED BY DINESH VIJAN
MUSIC BY A.R. RAHMAN
RELEASING ON 7TH MARCH 2025
SONY MUSIC
PM PEN MARUDHAR
A MADDOCK FILMS PRODUCTION

A DYNAMIC FILM WEEKLY
చిత్రాంజలి
సంపుటి: 25 - సంచిక: 11
07 మార్చి 2025
20 పేజీలు వెల: రూ.40/-

ఎడిటర్ & పబ్లిషర్
ఏదుల జయప్రకాష్

డిజైనర్
వాసు N.S. పంట

కార్యాలయం:
చిత్రాంజలి
3, ఫిలింనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్
సొసైటీ కాంప్లెక్స్, ఫిలింనగర్,
హైదరాబాద్- 500 096.
ఫోన్: 90596 48415

E-mail:
chitranjali2@gmail.com

ఛావా మార్చి 7న తెలుగులో గ్రాండ్ రిలీజ్

ఛత్రపతి శంభాజీ మహారాజ్ వీర గాథని వివరించే చారిత్రక ఇతిహాసం, అపూర్వమైన ప్రశంసలు అందుకొని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతున్న బ్లాక్ బస్టర్ 'ఛావా' తెలుగు రిలీజ్‌కు సిద్ధంగా ఉంది! మొదట హిందీలో విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకుల డిమాండ్‌కు అనుగుణంగా ఇప్పుడు మార్చి 7, 2025న తెలుగులో డబ్ చేయబడి థియేటర్లలో విడుదల కానుంది.

సౌత్ ఇండియన్ సినిమా పవర్‌హౌస్ అయిన ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్స్ ద్వారా ఛావా తెలుగులో రిలీజ్ కానుంది. 300 కంటే ఎక్కువ బ్లాక్ బస్టర్ తెలుగు, హిందీ, ఇంగ్లీష్ చిత్రాలను రిలీజ్ చేసిన ట్రాక్ రికార్డ్ వున్న గీతా ఆర్ట్స్ ఛావా సినిమాప్రతి మూలకు చేరేలా చూసుకోవడానికి పర్ఫెక్ట్ పార్ట్నర్. విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించారు, ఫిబ్రవరి 14న విడుదలైనప్పటి నుండి ఈ చిత్రం రికార్డు స్థాయిలో వసూళ్లు సాధించింది, కేవలం 11 రోజుల్లో భారతదేశంలో 417.20 కోట్ల GBOCని అధిగమించింది.

ధర్మయోధుడి కథ మరింత మందికి చేరేలా, స్ఫూర్తినిచ్చేలా చూసుకోవాలి. ఛావా గర్జన తెలుగులో ప్రతిధ్వనించబోతోంది.

నందమూరి బాలకృష్ణ 'ఆదిత్య 369' గ్రాండ్ రీ-రిలీజ్



నటసింహం నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సమర్పణలో శ్రీదేవి మూవీస్ సంస్థ నిర్మించిన తొలి భారతీయ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ఆదిత్య 369' నేటి సాంకేతిక తలకి అనుగుణంగా డిజిటలైజ్ చేయబడి ఈ సమ్మర్ లో గ్రాండ్ రీ-రిలీజ్‌కి సిద్ధం అవుతోంది.

టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ నేపథ్యంలో వచ్చిన మొదటి సినిమాగా పేరొందిన ఈ చిత్రం శివలెంక కృష్ణప్రసాద్ నిర్మాణంలో సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో రూపొందింది. శ్రీ కృష్ణ దేవరాయలుగా నందమూరి బాలకృష్ణ నటన, సింగీతం దర్శక నైపుణ్యం, ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం గాత్రం-సమర్పణ, జంధ్యాల సంభాషణలు, ఇళయరాజా అద్భుత సంగీతం, శివలెంక కృష్ణప్రసాద్ నిర్మాణ విలువలు, ఇతర నటీనటుల ప్రతిభ, అబ్బుర పరిచే సెట్స్, ఫైట్స్, దుస్తులు, నృత్యం ఇలా ప్రతీ ఒక్కరు చరిత్రలో నిలిచి పోయేలా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దడంలో ముఖ్య పాత్రలు పోషించారు. చలనచిత్ర పరిశ్రమలో ఎన్నో సినిమాలు ఉన్నా, కొన్ని ప్రజల హృదయాల్లో, కళాభిమానుల లైబ్రరీలలో ఉండిపోయేవి, వాళ్లు ఎప్పుడూ మాట్లాడుకునేవి ఉంటాయి... ఆ కోవకు చెందిన చిత్రమే 'ఆదిత్య 369'. **రీ-రిలీజ్ సందర్భంగా నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ...** 'ఆదిత్య 369 మొదటిసారి విడుదల సమయంలో ఎంత ఉత్సాహంగా, ఆసక్తిగా ఉన్నానో, ఇపుడు రీ-రిలీజ్‌కి కూడా అలాగే ఉన్నాను. ఎన్నిసార్లు చూసినా కనువిందు చేసే ఈ ట్రెండ్ సెట్టింగ్ చిత్రాన్ని డిజిటల్ 4Kలో ఇంకా అద్భుతంగా తీర్చదిద్దాం. నందమూరి అభిమానులను అలరించిన ఈ చిత్రాన్ని మళ్ళీ మీ ముందుకు తీసుకు వస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఎన్నో మంచి చిత్రాలు తెరకెక్కించిన నాకు, మా నిర్మాణ సంస్థకి ఒక గొప్ప గుర్తింపు, అద్భుతమైన పునాది 'ఆదిత్య 369'తోనే. ఈ సమ్మర్‌లో గ్రాండ్‌గా రీ-రిలీజ్ చేయడానికి పూర్తి సన్నాహాలు చేస్తున్నాం." అన్నారు.

ధనుష్, నాగార్జున, శేఖర్ కమ్ముల పాన్-ఇండియన్ మూవీ

కుబేర జూన్ 20న గ్రాండ్ రిలీజ్

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, నేషనల్ అవార్డ్-విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియన్ మూవీ 'కుబేర' మేకర్స్ రిలీజ్ డేట్ లాక్ చేశారు. కుబేర జూన్ 20, 2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ధనుష్, నాగార్జున, రష్మిక మందన్న, జిమ్ సర్భ్ లతో కూడిన అద్భుతమైన తారాగణంతో కుబేర భారతీయ సినిమాలో గేమ్-ఛేంజర్‌గా నిలుస్తుందని హామీ ఇస్తోంది.

క్యారెక్టర్ బేస్డ్ నరేటివ్స్‌తో అదరగొట్టే శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని నెవర్ బిఫోర్ గా తీర్చిదిద్దారు, ఇది ఈ సంవత్సరంలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటిగా నిలిచింది. రిలీజ్ డేట్ పోస్టర్ నాగార్జున, ధనుష్‌లను ఇంటెన్స్ ఎక్స్ప్రెషన్స్ తో అద్భుతంగా ప్రజెంట్ చేసింది, జిమ్ సర్భ్ బ్యాక్ డ్రాప్‌లో నిలబడి ఉండడం ఇంట్రెస్టింగ్‌గా ఉంది. సినిమాలోని నాలుగు ప్రధాన పాత్రలను పరిచయం చేసిన ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ అద్భుతమైన స్పందనతో అంచనాలను పెంచింది.

శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి SVCLLPపై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రం తమిళం, తెలుగు, హిందీ, కన్నడ,మలయాళ భాషలలో విడుదల కానుంది, ఇది ట్రూ పాన్-ఇండియన్ ఈవెంట్ కానుంది.

పోసాని అరెస్ట్

సినిమా ఇండస్ట్రీలో తనదైన మార్క్ చూపించిన రచయిత, నటుడు పోసాని కృష్ణ మురళీ ఇప్పుడు రాజకీయ కేసుతో వార్తల్లో నిలిచారు. బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని తన అపార్ట్‌మెంట్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గురువారం ఉదయం అన్నమయ్య జిల్లా, ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వైద్య పరీక్షల అనంతరం రైల్వే కోడూరు కోర్టులో హాజరుపరిచారు.

సినీ రంగం నుంచి రాజకీయ దిశగా..

పోసాని తన సినీ కెరీర్‌ను ఒక రచయితగా ప్రారంభించి, నటుడిగా కొనసాగి, కాస్త రాజకీయ విశ్లేషకుడిగా మారిన వ్యక్తి. "అప్పుడు," "మెంటల్ కృష్ణ," "ఒక్కడున్నాడు" లాంటి సినిమాల్లో తన నటనకు మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కామెడీ, విలన్, క్యారెక్టర్ రోల్స్‌ఎటువంటి పాత్ర ఇచ్చినా తనదైన శైలిలో మెప్పించిన నటుడిగా ఇండస్ట్రీలో గుర్తింపు పొందారు. అయితే, గత కొంతకాలంగా ఆయన సినిమా కన్నా రాజకీయ వ్యాఖ్యలతోనే ఎక్కువ చర్చల్లో ఉన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో, టీడీపీ - జనసేన నేతలపై తీవ్ర విమర్శలు చేయడం వివాదాస్పదంగా మారింది. ఇప్పుడు అదే కారణంగా జనసేన నేత మణి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.

పోసాని కెరీర్‌పై దీని ప్రభావం?

సినీ ఇండస్ట్రీలో వివాదాస్పద వ్యాఖ్యల వల్ల నష్టపోయిన నటులు చాలా మంది ఉన్నారు. ఇప్పుడు పోసాని మీద కూడా అదే పరిస్థితి. ఆయన ఆరోగ్య పరమైన కారణాలతో కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉన్నారు. ఈ కేసు తర్వాత ఆయన తిరిగి ఇండస్ట్రీకి వస్తారా? లేకపోతే పూర్తిగా రాజకీయాలకే మారుతారా? అన్నది ఆసక్తికరంగా మారింది.

L2 ఎంపురాన్‌లో నటించనున్న హాలీవుడ్ నటుడు

మోహన్‌లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్‌ల బ్లాక్‌బస్టర్ కాంబో '**L2** ఎంపురాన్' మార్చి 27న రాబోతోంది. 2019లో ఈ ఇద్దరూ కలిసి చేసిన లూసిఫెర్ ఎంత పెద్ద హిట్ అయిందో అందరికీ తెలిసిందే. ఆ లూసిఫర్‌కు సీక్వెల్ అయిన '**L2** ఎంపురాన్' ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పటికే సినిమాకు సంబంధించిన ఒక్కో పాత్రను రివీల్ చేస్తూ అంచనాలు పెంచేస్తున్నారు. ఈ క్రమంలో ప్రముఖ హాలీవుడ్ నటుడు జెరోమ్ ఫ్లిన్ ఈ చిత్రంలో బోరిస్ ఆలివర్ అనే కీలక పాత్రను పోషించినట్లు మేకర్స్ వెల్లడించారు. ఐకానిక్ వెబ్ సిరీస్ గేమ్ ఆఫ్ థ్రోన్స్‌లో బ్రోన్ పాత్రను పోషించిన జెరోమ్ ఫ్లిన్ ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపును సంపాదించుకున్నారు. జాన్ విక్ చాప్టర్ 3, సోల్జర్ సోల్జర్, బ్లాక్ మిర్రర్ వంటి అనేక ప్రాజెక్టుల్లో జెరోమ్ ఫ్లిన్ ఈ చిత్రంలో ఓ కీలక పాత్రను పోషించారు.

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా

మహా భక్తి ఛానల్ లోగో ఆవిష్కరణ

హిందూధర్మ పరిరక్షణలో భాగంగా ప్రతి హిందువూ ఈ ధర్మాన్ని ఆచరించేలా చేసేందుకు తెలుగు నుంచి మరో భక్తి ఛానల్ ఆవిర్భవిస్తోంది. మహా టివి న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో 'మహా భక్తి' టివి రాబోతోంది. ప్రారంభం కాబోతోన్న ఈ మహాభక్తి ఛానల్ లోగోను ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చేతులమీదుగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మహా న్యూస్ ఎమ్.డి వంశీ కృష్ణ మాట్లాడుతూ.. 'ఆ భగవంతుడు ఆదేశించారు. ఈ మహా వంశీ పాటిస్తున్నారు. మహా కుంభమేళా ఆఖరి రోజున, మహా శివరాత్రి పర్వదినాన, మహాశివ జాగరణ సమయంలో, మహా రుద్రాభిషేకాన్ని నిర్వహిస్తూ, మహా లింగోద్భవ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ, మహా శివ పార్వతుల కళ్యాణంతో పాటు 'మహా భక్తి' లోగో ఆవిష్కరణ కార్యక్రమానికి, శుభ ప్రారంభానికి విచ్చేసినటువంటి సనాతన ధర్మ పరిరక్షకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్‌గారు రావడం .. మహా గ్రూప్ చేసుకున్నటువంటి ఎన్నో జన్మల పుణ్యఫలం. మహా గ్రూప్ నుంచి మహా న్యూస్, మహా మ్యాక్స్ అనే రెండు ఛానల్స్ కొనసాగుతున్నాయి. ఇప్పుడు మహా భక్తి పేరుతో మూడో ఛానల్ ఆవిష్కరణ జరుగుతోంది. ఈ మహాభక్తి ఛానల్‌ని సనాతన ధర్మం కోసం పోరాటం చేస్తూ.. అందరూ బావుండాలి అందులో నేనుండాలి అనే లక్ష్యంతో నడుస్తూ నడిపిస్తున్నటువంటి పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను, ఆలోచనలను ఈ మహాభక్తి ఛానల్ ఎల్లవేళలా ముందుకు తీసుకువెళతామని తెలియజేస్తున్నాం..' అన్నారు.

లోగో ఆవిష్కర్త పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "మహాభక్తి ఛానల్ ప్రారంభోత్సవానికి నన్ను ఆహ్వానించిన వంశీగారికి నా హృదయపూర్వక నమస్కారాలు. ఇక్కడికి రావడానికి నేను సరైన వ్యక్తిని కాదని నా భావన. మఠాధిపతుల్లాగా నేను మాట్లాడలేను. హైందవ ధర్మాన్ని పాటించే సగటు వ్యక్తిగా, హైందవ ధర్మాన్ని దిగజార్చి మాట్లాడుతున్న దాన్ని వ్యతిరేకించే వాయిస్ ఉండాలని కోరుకుంటాం. ప్రసార మాధ్యమాల్లో హైందర ధర్మాన్ని కించపరిచేలాగా, రకరకాల వ్యాఖ్యలు ఉన్నప్పుడు దాన్ని నిలబెట్టి, ధర్మం పక్షాన మాట్లాడే ప్రసార మాధ్యమాలు తక్కువ. కేవలం వ్యాపారం కోసం కాకుండా హైందవ ధర్మం కోసం గళం విప్పాలి అని మహాభక్తి ఛానల్ ప్రారంభించిన వంశీగారికి ధన్యవాదాలు చెబుతున్నా. మన చరిత్ర స్కూల్స్‌లో నేర్చుకున్నాం కానీ.. మన ధర్మం గురించి ఎవరూ చెప్పలేదు. ఎంత సేపు అక్కడ ఓడిపోయాం. మొఘల్స్ వచ్చి కొట్టారు. బ్రిటీష్ వాళ్లు కొట్టారు అని తప్ప మన చరిత్ర గొప్పతనాన్ని సనాతన ధర్మాన్ని పాటించిన పాలకులు ఎంత గొప్పగా చేశారో.. అన్ని మతాలను ఎలా ఆదించారో కూడా చెప్పాల్సిన అవసరం ఉంది. నేను మధుర మీనాక్షి టెంపుల్‌కు వెళితే.. విదేశీ రాజులు వచ్చినప్పుడు మీనాక్షమ్మ మూల విగ్రహాన్ని ఎలా కాపాడుకున్నారు.. అని అడిగితే.. ఒక శివలింగాన్ని చూపించారట. అన్ని మతాలు బావుండాలని చెప్పిన నా ధర్మంపై పదే పదే దాడి చేస్తున్నప్పుడు.. ఏ దేవుడైతే ఉనికినిచ్చాడో, ఏ పరమాత్మ అయితే ఈ స్థానం ఇచ్చాడో.. ఆయన్ని కాపాడు కోలేనప్పుడు ఎన్ని పదవులు వచ్చినా నిష్ప్రయోజనం. ఇతర మతాలపై దాడి జరిగినప్పుడు అందరూ వెనకేసుకు వస్తారు. కానీ హిందూ ధర్మంపై దాడి జరిగినప్పుడు ఎవరూ మాట్లాడరు.. ఎందుకంటే ఓట్లు పోతాయంటారు. దీనిమీద లోతుగా డిబేట్ జరగాలి. హైందవ ధర్మం నిత్యనూతనంగా ఆవిష్కరింప చేసుకునే ధర్మం సనాతన ధర్మం. ఇదంతా రాబోయే తరాలకు చరిత్ర రూపంలో చెప్పాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా ఈ ఛానల్ కృషి చేయాలని కోరుకుంటున్నాను. చరిత్రకారులు ఎన్నో వక్రీకరణలు చేశారు. మనకూ ఉత్తర భారతానికి సంబంధం లేదు అని పిచ్చి ఐడియాలజీ లాంటి అన్నిటినీ కౌంటర్ చేయాల్సిన అవసరం ఉంది. బలమైన సాక్ష్యాధారాలతో నిరూపించాలి. వంశీ గారి నాయకత్వంలో ఈ భక్తి ఛానల్ కూడా విజయవంతం కావాలని.. తెలుగు ప్రజలంతా ఈ ఛానల్‌ను ఆదరించాలని కోరుకుంటున్నాను.." అన్నారు.

శబ్దం డిఫరెంట్ స్ర్కీన్ ప్లే.. హారర్ ఫిల్మ్

- హీరో ఆది పినిశెట్టి

'వైశాలి'తో సూపర్‌హిట్‌ని అందించిన హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళగన్‌లు రెండో సారి మరో ఇంట్రస్టింగ్ సూపర్‌నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ 'శబ్దం' కోసం చేతులు కలిపారు. శివ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సిమ్రాన్, లైలా, లక్ష్మీ మీనన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ తో సినిమాపై క్యురియాసిటీ పెంచాయి. ఈ సినిమా ఫిబ్రవరి 28న ఆంధ్రాలో ఎన్ సినిమాస్, నైజాంలో మైత్రి డిస్ట్రిబ్యూషన్ ద్వారా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో ఆది పినిశెట్టి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

'శబ్దం' హారర్ సినిమాల్లో ఎంత డిఫరెంట్ గా వుంటుంది?

శబ్దం మంచి కథా బలం ఎమోషన్ వున్న హారర్ జోనర్ సినిమా. రెగ్యులర్ హారర్ సినిమాలకి చాలా భిన్నంగా వుంటుంది. ఆత్మలని ఒక సైంటిఫిక్ మెథడ్‌లో అన్వేషించే విధానం చాలా కొత్త అనుభూతిని ఇస్తుంది. స్ర్కీన్ ప్లే చాలా ఇంట్రస్టింగ్‌గా వుంటుంది. ఇలాంటి సినిమాలు తీయడం కూడా కష్టమే. ఇలాంటి వరల్డ్‌ని ఇంతకు ముందు ఎవరూ చూపించలేదు. టెక్నికల్‌గా సినిమా చాలా రిచ్‌గా వుంటుంది.

శబ్దంలో సౌండ్ రోల్ ఏమిటి ?

ఇందులో నాది పారానార్మల్ ఇన్వెస్టగేటర్ క్యారెక్టర్. తను ఆత్మలని సౌండ్‌తోనే పసిగడుతుంటాడు. సౌండ్ అనేది ప్రతిసీన్‌లో ఇంపార్టెన్స్ వుంటుంది. నిజానికి నేను ఆత్మలని నమ్మను. కానీ ఈ సినిమా కోసం మెటిరియల్ చదువు తున్నపుడు నిజంగా అలాంటి అదృశ్యశక్తులు ఉంటాయోమో అనిపించింది.

డైరెక్టర్ అరివళగన్ గురించి ?

మా డైరెక్టర్ అరివళగన్‌కి థాంక్ యూ చెప్పాలి. వైశాలి ఇప్పుడు చూసిన రిలవెంట్‌గా వుంటుంది. కథలో వున్న నిజాయితీ అది. అదే నిజాయితీతో శబ్దం తీశాం. వైశాలి సినిమా కూడా హారర్. అది నా కెరీర్ స్పెషల్ మూవీ. అలాగే శబ్దం సినిమా కూడా స్పెషల్ మూవీ. మేము ఎప్పటినుంచో సినిమా చేయాలని అనుకున్నాం. వైశాలి లాంటి కొత్త కథ కాన్సెప్ట్ కుదరాలి. అలాంటి కథ శబ్దంతో కుదిరింది. సినిమా థియేటర్స్‌లో చూడాలనే ఆసక్తిని కలిగించేలా వుంటుంది.

సిమ్రన్, లైలా పాత్రల గురించి ?

సిమ్రన్, లైలాగారి నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. వారి పాత్రలు సినిమాలో చాలా కీలకంగా వుంటాయి. క్యారెక్టర్స్ చాలా ఫ్రెష్ గా అనిపిస్తాయి.

నాని గారు సినిమా చూసి ఏమన్నారు ?

తెలుగులో ఈ సినిమాని నాని గారికే ఫస్ట్ చూపించాను. హారర్ జానర్ తనకి చాలా ఇష్టం. తనకి చాలా నచ్చింది. హార్ట్ ఫుల్‌గా బావుందని చెప్పారు. ఇలాంటి సినిమాలకి నానిగారు లాంటి స్టార్‌వర్డ్ చాలా ముఖ్యం. ఆయన ప్రీరిలీజ్ ఈవెంట్‌కి రావడం మాకు చాలా హెల్ప్ అయ్యింది.

హారర్ సినిమాలు మీకు ఇష్టమా ?

మంచి కథా బలం, స్ర్కీన్ ప్లే వున్న హారర్ సినిమాలని ఇష్టపడతాను. సినిమాలు చేయడానికి ఇష్టపడతాను.

తమన్ గారి మ్యూజిక్ గురించి ?

ఇలాంటి సినిమాలకి మ్యూజిక్ చాలా ఇంపార్టెంట్. తమన్ గారి మ్యూజిక్ మాకు చాలా ప్లస్ అయ్యింది. ఆయన పెద్ద సినిమాలు చేస్తూ కూడా మా సినిమాకి మ్యూజిక్ చేశారు. సినిమాకి ఎంతకావాలో అంతకంటే అద్భుతంగా చేశారు. సినిమా చూస్తున్నపుడు మ్యూజిక్ ని చాలా ఎంజాయ్ చేస్తారు. ఈ సినిమాకి టెక్నికల్ టీం అద్భుతంగా పని చేసింది. సౌండ్ డిజైన్ చాలా అద్భుతంగా వుంది. కెమరామెన్ అరుణ్ అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. ఆర్ట్ వర్క్ కూడా మెస్మరైజింగా అనిపిస్తుంది. ప్రతి క్రాఫ్ట్ చాలా ప్రేమతో సినిమా చేశారు.

మైత్రీ మూవీ మేకర్స్,ఎన్ సినిమాస్ తెలుగు లో రిలీజ్ చేయడం ఎలా అనిపుస్తోంది ?

చాలా హ్యాపీగా వుంది. వారికి సినిమా నచ్చింది. మా సినిమాని వారు తీసుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నాం. వారు రిలీజ్ చేయడం మాకు చాలా ప్లస్ అవుతుంది.

ప్రస్తుతం చేస్తున్న సినిమాలు గురించి?

అఖండ 2లో ఓ క్యారెక్టర్ చేస్తున్నాను. దేవాకట్టా గారి దర్శకత్వంలో మయసభ చేస్తున్నాను. అలాగే 'డ్రైవ్' అనే సినిమా చేస్తున్నాను. మరకతమణి 2 షూటింగ్ జరుగుతోంది.

నేచురల్ స్టార్ నాని HIT: ది 3rd కేస్ టీజర్ రిలీజ్

నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ థ్రిల్లర్ HIT: ది 3rd కేస్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. విజనరీ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో HIT సిరీస్‌లో మూడవ భాగంగా రాబోతున్న ఈ చిత్రం ఇప్పటికే గ్లింప్స్, పోస్టర్‌లకు అద్భుతమైన స్పందనతో భారీ అంచనాలను నెలకొల్పింది. వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని, నాని యూనిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మిస్తున్నారు. ఈరోజు నాని పుట్టినరోజు సందర్భంగా సర్కార్స్ లాఠీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.

పోలీసులను కలవరపెట్టే వరుస రహస్య హత్యల నేపథ్యంలో టీజర్ మొదలౌతుంది. వారు ఎంత ప్రయత్నించినా హంతకుడిని పట్టుకోవడంలో విఫలమవుతారు. చివరి ప్రయత్నంగా టెర్రిఫిక్, బ్రూటల్ ఇన్వెస్టిగేటర్ అర్జున్ సర్కార్‌ని ఆశ్రయిస్తారు.

నాని అర్జున్ సర్కార్‌గా పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ కట్టిపడేశారు. బ్రూటల్, కనికరంలేని పాత్రలో ఆదరగొట్టారు. అతని ఇంటెన్స్ ప్రజెన్స్, యాంగర్ టెర్రిఫిక్‌గా వున్నాయి. ముఖ్యంగా ఓ సన్నివేశంలో అతను నేరస్థుడిని పొడిచి కత్తిని పైకి లాగడం, రూఫ్ పై రక్తం చిమ్ముడం - అతని పాత్ర క్రూరత్వాన్ని హైలెట్ చేస్తోంది.

దర్శకుడు శైలేష్ కొలను **HIT** సిరీస్‌ను అద్భుతమైన కథనం, గ్రేట్ విజువల్స్‌తో నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్ళాడు. నాని పెర్ఫార్మెన్స్ సినిమాకి మరింత డెప్త్‌ని యాడ్ చేసింది.

సాను జాన్ వర్గీస్ సినిమాటోగ్రఫీ అదిరిపోయింది. మిక్కీ జె మేయర్ నేపథ్య సంగీతం ఇంపాక్ట్‌ని మరింత పెంచుతుంది. ప్రశాంతి తిపిర్నేని, నాని ప్రొడక్షన్స్ వాల్యూస్ అత్యున్నతంగా వున్నాయి. ఈ చిత్రానికి కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటింగ్, శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైన్ చేశారు.

శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్న HIT: ది 3rd కేస్ మే 1, 2025న థియేటర్లలో విడుదల కానుంది.

సుమంత్ అనగనగా
హార్ట్ వార్మింగ్ టీజర్ రిలీజ్

సుమంత్ లీడ్ రోల్‌లో సన్నీ సంజయ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'అనగనగా'. కాజల్ చౌదరి కథానాయిక. రాకేశ్ రెడ్డి గడ్డం, రుద్రా మదిరెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ తెలుగు సంవత్సరాది కానుకగా ప్రేక్షకులను అలరించనుంది.

తాజాగా మేకర్స్ ఈ సినిమా టీజర్‌ని విడుదల చేశారు. సుమంత్ ఇందులో చిన్నారులకు ఏ విధంగా పాఠాలు బోధిస్తే అర్థమవుతుందో చెప్పే ఉపాధ్యాయుడిగా కనిపించారు. 'నోటితో విసిరి.. చేతులతో ఏరుకునేది ఏంటి' అంటూ సుమంత్ సంధించిన పొడుపు కథ ఆసక్తికరంగా ఉంది. సుమంత్ తన క్లాస్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకున్నారు. కాజల్ చౌదరి, అవసరాల శ్రీనివాస్ ప్రజెన్స్ కూడా ఆసక్తికరంగా వుంది. డైరెక్టర్ సన్నీ సంజయ్ అందరికీ కనెక్ట్ అయ్యే కథని హార్ట్ టచ్చింగ్‌గా ప్రజెంట్ చేశారని టీజర్ చూస్తే అర్థమౌతోంది.

మ్యూజిక్, కెమరావర్క్ కథలోని ఎమోషన్‌ని మరింతగా ఎలివేట్ చేశాయి. థాట్ ప్రొవొకింగ్ అండ్ హార్ట్ వార్మింగ్‌గా ప్రజెంట్ చేసిన టీజర్ సినిమాపై క్యురియాసిటీని పెంచింది. ఈ చిత్రం తెలుగు ఓటీటీ వేదిక ఈటీవీ విన్‌లో ఉగాది సందర్భంగా స్ట్రీమింగ్ కానుంది.

నటీనటులు: సుమంత్, కాజల్ చౌదరి, మాస్టర్ విహార్ష్, అవసరాల శ్రీనివాస్, అను హసన్, రాకేష్ రాచకొండ, B.V.S రవి, కౌముది నేమాని.

8 వసంతాలు
ఫస్ట్ సింగిల్ అందమా అందమా మార్చి 3న రిలీజ్

మోస్ట్ సక్సెస్ ఫుల్ పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ బిగ్ స్టార్లతో హై-బడ్జెట్ ఎంటర్‌టైనర్‌లను నిర్మించడమే కాకుండా కంటెంట్-రిచ్ మూవీలను రూపొందిస్తోంది. ఇంటర్నేషనల్ అవార్డులు గెలుచుకుని విమర్శకుల ప్రశంసలు పొంది 'మను'తో దర్శకుడిగా డెబ్యు చేసి దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టితో కాన్సెప్ట్ బేస్డ్ మూవీ '8 వసంతాలు'ను నిర్మిస్తున్నారు. MAD ఫేమ్ అనంతిక సనీల్‌కుమార్ ఈ మూవీలో హీరోయన్. ఇందులో ఆమె శుద్ధి అయోధ్య పాత్రలో కనిపించనుంది. ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్, టీజర్ ఇప్పటికే మంచి క్రియేట్ చేసింది.

మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేస్తున్నారు. ఈ సినిమాలో ఫస్ట్ సింగిల్ అందమా అందమా మార్చి 3న విడుదల కానుంది. స్టార్ కంపోజర్ హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ పాట కోసం బ్లాక్ బస్టర్ ట్యూన్ ని కంపోజ్ చేశారు. వనమాలి రాసిన ఈ పాటని హేషమ్ అబ్దుల్ వహాబ్ ఆవని మల్హార్ పాడారు. సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ లీడ్ పెయిర్ కెమిస్ట్రీ బ్యూటీఫుల్‌గా వుంది.

నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు హార్ట్ వార్మింగ్ మూవీగా రూపొందుతోంది. ఈ చిత్రానికి అరవింద్ మూలే ప్రొడక్షన్ డిజైనర్‌గా, శశాంక్ మాలి ఎడిటర్‌గా, బాబాసాయి కుమార్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ నిర్మాత. మేకర్స్ త్వరలో రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేయనున్నారు.

నటీనటులు: అనంతిక సనీల్ కుమార్, హను రెడ్డి, రవితేజ దుగ్గిరాల, సంజన, కన్నా, స్వరాజ్ రెబ్బాప్రగడ, సమీరా కిషోర్

గ్లోబల్ ఆడియెన్స్ కోసం ఇంగ్లీష్, కన్నడలో తెరకెక్కిస్తున్న మొట్ట మొదటి ప్రాజెక్ట్‌గా నిలిచిన యష్
టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్

భారతీయ భాషలతో పాటుగా ఇంగ్లీష్‌లోనూ సమాంతరంగా టాక్సిక్ సినిమాను షూట్ చేస్తున్నారు. ఇలా ఇంగ్లీష్‌లో చిత్రీకరిస్తున్న మొట్టమొదటి భారతీయ చిత్రంగా టాక్సిక్ రికార్డుల్లోకి ఎక్కింది. రాకింగ్ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రం హిందీ, తెలుగు, తమిళం, మలయాళంతో సహా పలు భారతీయ, అంతర్జాతీయ భాషల్లోకి డబ్ కానుంది. ఈ ప్రాజెక్టుకి అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు.

కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో సమాంతరంగా ఈ చిత్రాన్ని షూట్ చేస్తుండటంతో చిత్ర నిర్మాతల నిబద్ధత ప్రతిబింబిస్తుంది. ప్రాంతీయ భాషకు వారు ప్రాధాన్యం ఇస్తూనే.. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీని రిలీజ్ చేయాలన్న ఉద్దేశాన్ని ఇలా చెప్పకనే చెప్పేశారు.

గీతూ మోహన్‌దాస్ మాట్లాడుతూ.. 'విభిన్న భాషా, సాంస్కృతిక నేపథ్యాలలో రాబోతోన్న టాక్సిక్ మూవీని అన్ని భాషల, ప్రాంతాల ప్రేక్షకులు ఆస్వాధించేలా రూపొందిస్తున్నాం. అందుకే కన్నడ, ఆంగ్ల భాషల్లో తెరకెక్కిస్తున్నాం. మా ఈ చిత్రం అన్ని సరిహద్దుల్ని చెరిపివేస్తుందని భావిస్తున్నాం. అన్ని భాషల, సాంస్కృతిక ప్రపంచాన్ని కలిపేలా మా చిత్రం ఉంటుంది' అని అన్నారు.

KVN ప్రొడక్షన్స్, యష్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్‌పై వెంకట్ నారాయణ సంయుక్తంగా నిర్మించిన టాక్సిక్ ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కాబోతోంది. సన్‌డాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్, టొరంటో ఫిల్మ్ ఫెస్టివల్‌తో సహా అనేక అంతర్జాతీయ వేదికలపై అవార్డులు పొందిన గీతూ మోహన్‌దాస్ ఈ మూవీని గ్రాండ్‌గా తెరకెక్కిస్తున్నారు. జాన్ విక్, ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్ ఫ్రాంచైజీలకు పని చేసిన జేజే పెర్రీ యాక్షన్ సీక్వెన్స్‌లకు గ్లోబల్ ఆడియెన్స్ ఫిదా కానున్నారు. అంతే కాకుండా రీసెంట్‌గా డ్యూన్ పార్ట్ 2 విజువల్ ఎఫెక్ట్స్‌కి గానూ బాఫ్టా ఫిల్మ్ అవార్డుని అందుకున్న డినెగ్ ఈ మూవీకి విజువల్ ఎఫెక్ట్స్‌ను అందిస్తున్నారు.

రాకింగ్ స్టార్ యష్ పుట్టినరోజున సందర్భంగా రిలీజ్ చేసిన 'టాక్సిక్' టీజర్ ఎన్నో రికార్డుల్ని క్రియేట్ చేసింది. టాక్సిక్ ప్రపంచాన్ని ఆ టీజర్ అందరికీ పరిచయం చేసింది. ఈ టీజర్ సినిమా స్థాయిని, అంతర్జాతీయ-ప్రామాణిక నిర్మాణ విలువలను చాటి చెప్పింది. ఈ టాక్సిక్ చిత్రీకరణ గత ఏడాది ఆగస్టులో ప్రారంభమైంది. ఇప్పటి వరకు ఇండియన్ హిస్టరీలో అత్యంత భారీ ఖర్చుతో నిర్మించిన చిత్రాల్లో టాక్సిక్ ఒకటిగా నిలవనుంది.

నిర్మాత వెంకట్ కే నారాయణ మాట్లాడుతూ.. "టాక్సిక్' విషయంలో మా లక్ష్యం చాలా స్పష్టంగా ఉంది. భారతదేశం మాత్రమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రతిధ్వనించే చిత్రంగా టాక్సిక్‌ను రూపొందిస్తున్నాం. మొదటి నుంచీ ఈ కథపై మాకు ఎంతో నమ్మకం ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను ఆకర్షించడమే కాకుండా ప్రపంచ వేదికపై భారతీయ సినిమా ప్రతిభను కూడా ప్రదర్శించేలా టాక్సిక్ రాబోతోంది' అని అన్నారు.

కోర్ట్ సినిమా తీసినందుకు చాలా గర్వపడుతున్నాను

- నేచురల్ స్టార్ నాని

నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా సమర్పించిన మూవీ 'కోర్ట్' - స్టేట్ వర్సెస్ ఎ నోబడీ' ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటిస్తున్న నటిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం మార్చి 14న హెూలీ పండుగ సందర్భంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్ కి మూవీ ప్రెజంటర్ నేచురల్ స్టార్ నాని చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు.

ప్రెస్ మీట్‌లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ.. వీళ్ళందరితో 'కోర్టు' సినిమాని తీసి నేరం చేసింది నేనే. కావాలంటే అరెస్ట్ చేసుకోండి. (నవ్వుతూ) కానీ మార్చి 14 సినిమాని బ్లాక్ బస్టర్ చేయండి. ఈ సినిమా బ్లాక్ బస్టర్ కావాలి. వెరీ బ్యూటీఫుల్ ఫిల్మ్. దర్శి, రోషన్, శ్రీదేవి, డైరెక్టర్ జగదీశ్ అందరూ అద్భుతంగా చేశారు. ఈ సినిమా తీసినందుకు గర్వపడుతున్నాను. నాలోని కాన్ఫిడెన్స్ చూసి మీరే డిసైడ్ అవ్వండి..మార్చి 14న మీరు ఎంత మంచి సినిమా చూడబోతున్నారో. ఈ సినిమా చూశాను. ఇందులో ఎవరు హీరో అని చెప్పడం కష్టం. ఈ కథ చాలా సెన్సిటివ్ మేటర్. చాలా జాగ్రత్తలు తీసుకొని చేశాం. జగదీశ్ చాలా రీసెర్చ్ చేశారు. సినిమా పూర్తయినప్పటికీ నిలబడి క్లాప్స్ కొడతారు. ఇది నా గ్యారెంటీ. కోర్ట్ మూవీ గ్రేట్ ఐడియా, బ్యూటీఫుల్ లవ్ స్టోరీ. చాలా గ్రిప్పింగ్ డ్రామా. మైండ్ బ్లోయింగ్ పెర్ఫార్మెన్స్. ఇది అద్భుతమైన కోర్ట్ రూమ్ డ్రామా. గ్రేట్ మెసేజ్ వుంటుంది. ఆడియన్స్ సెలబ్రేట్ చేసుకునే సినిమా అవుతుంది. జగదీశ్ చాలా హానెస్ట్‌గా కథ చెప్పాడు. నేను అనుకున్న దానికంటే నెక్స్ట్ లెవల్‌లో తీశాడు. కోర్టు సినిమా బ్లాక్ బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నాను. ఇలాంటి సినిమా బ్లాక్ బస్టర్ అయితే ఇండస్ట్రీ, ఆడియన్స్ ఒక అడుగు ముందుకి వేసినట్లే. ఎలాంటి సినిమాలు చేయడానికి ఇష్టపడతానో మీ అందరికీ తెలుసు. మార్చి 14న ఇంకోసారి క్లారిటీ వస్తుంది. ఒక కోర్ట్ రూమ్ డ్రామా చూసినప్పుడు ఆడియన్స్ కావాల్సిన అన్ని హైస్ ఇందులో వుంటాయి'అన్నారు.

నిర్మాత దీప్తి గంటా మాట్లాడుతూ.. నాని, ప్రశాంతి ప్రొడక్షన్ హౌస్‌లో రెగ్యులర్ ప్రొడ్యూసర్ రూల్ బుక్ వుండదు. కథ నచ్చితే ఎంత అయినా పెడతారు. మా టీం విషయంలో చాలా ప్రౌడ్‌గా వున్నాను. జగదీశ్ అద్భుతమైన స్క్రిప్ట్ రాశారు. అంతే అద్భుతంగా సినిమాని తీశాడు. మార్చి 14న చాలా మంచి సినిమా చూడబోతున్నారు. నిర్మాతగా ఈ అవకాశం ఇచ్చిన నానికి థాంక్ యూ. కోర్ట్ గ్రేట్ ఫిల్మ్. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది' అన్నారు.

హీరో ప్రియదర్శి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. తెలుగు సినిమాకి స్వర్ణయుగం నడుస్తోంది. ఇలాంటి సమయంలో నాని అన్న అద్భుతమైన కథలతో సినిమాలు తీస్తున్నారు. నాని అన్నతో నటిస్తూ, స్ఫూర్తి పొందుతూ, అన్న బ్యానర్‌లో సినిమా చేయడం లక్కీగా భావిస్తున్నాను. తెలుగు సినిమా గారాల చిన్నకొడుకు నాని అన్న. ఒక్క సిట్టింగ్ లో కథని ఓకే చేశారు. ఇప్పటి వరకూ సినిమాకి ఇచ్చిన రెస్పాన్స్ కి థాంక్ యూ. మీ నుంచి మరింత ప్రేమ కావాలి. ఇలాంటి సినిమాని సపోర్ట్ చేయాలని కొరుకుంటున్నాను'అన్నారు

డైరెక్టర్ రామ్ జగదీష్ మాట్లాడుతూ.. నాని గారి ప్రొడక్షన్‌లో అన్నీ సక్సెస్‌ఫుల్ సినిమాలే వచ్చాయి. అలాంటి సక్సెస్ ఫుల్ సినిమా ఇవ్వడం నా రెస్పాన్స్ బులిటీ, నన్ను బిలివ్ చేసిన నాని గారికి థాంక్ యూ. ఒక్క డౌట్ లేకుండా స్క్రిప్ట్ ని నమ్మి సినిమా చేశారు. గంటసేపు దర్శి క్యారెక్టర్ సినిమాలో ఉండదని తెలిసినా ఆయన ఒప్పుకున్నారంటే దర్శి ఎలాంటి నటుడు అర్థం చేసుకోవచ్చు. లవ్ యూ అన్న. ఇలాంటి సినిమా చేయడానికి గొప్ప మనసు కావాలి. చందు జాబిల్లి మై లవ్. వారి క్యారెక్టర్స్ ఈ సినిమాకి బలం. దీప్తి గారు సెట్స్‌లో వుంటే ఎప్పుడూ భయం వుండదు. చాలా కంఫర్ట్ ఫుల్‌గా సినిమాని చేశాను. మా టీం అందరికీ థాంక్ యూ'అన్నారు.

యాక్టర్ రోషన్ మాట్లాడుతూ.. నన్ను సపోర్ట్ చేస్తున్న నాని అన్నకి థాంక్ యూ. ఈ పాత్రలో నన్ను ఎంపిక చేసిన డైరెక్టర్ గారికి, ప్రొడ్యూసర్ దీప్తి అక్క ప్రశాంతి గారికి థాంక్ యూ. దర్శి అన్న చాలా సపోర్ట్ చేశారు. మార్చి 14న సినిమా విడుదల కానుంది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది, చందు జాబిల్లితో ప్రేమలో పడిపోతారు' అన్నారు

యాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ.. ఈ సినిమా అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. నాపై నమ్మకం వుంచిన దర్శక నిర్మాతలు థాంక్ యూ. రోషన్ చాలా సపోర్ట్ చేశారు. మార్చి 14 రిలీజ్ అవుతుంది. తప్పకుండా వచ్చి చూడండి' అని కోరారు.

బూమరాంగ్ స్ట్రాంగ్ ఎమోషన్ ఉన్న డిఫరెంట్ సైకలాజికల్ థ్రిల్లర్

- గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో హీరో శివ కందుకూరి

పలు భాషలలో 34 చిత్రాలకు డీవోపీగా పని చేసిన ప్రముఖ సినిమాటోగ్రాఫర్ ఆండ్రూ బాబు, అను ఇమ్మాన్యుయేల్, శివ కందుకూరి లీడ్ రోల్స్ లో నటిస్తున్న 'బూమరాంగ్' సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. బిగ్ మూవీ మేకర్స్ లిమిటెడ్, My3 ఆర్ట్స్ బ్యానర్ల పై లండన్ గణేష్, డా. ప్రవీణ్ రెడ్డి వూట్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సితార ఫిల్మ్స్ లిమిటెడ్ లైన్ ప్రొడక్షన్‌ని నిర్వహిస్తోంది. మేకర్స్ 'బూమరాంగ్' గ్లింప్స్ ని లాంచ్ చేశారు.

గ్లింప్స్ లాంచ్ ప్రెస్‌మీట్‌లో కేఎల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఆండ్రూ మంచి టెక్నిషియన్. తను ఈ సినిమాని డైరెక్ట్ చేస్తున్నారు. తొలి సినిమాకే కర్మ థీమ్ తీసుకున్నాడు. చాలా ఛాలెజింగ్ కాన్సెప్ట్ ఇది. విజువల్స్ చాలా బావున్నాయి. శివ కందుకూరి మంచి యాక్టర్. డిఫరెంట్ కదలు చేస్తున్నారు. ఈ రోజుల్లో ఇలాంటి డిఫరెంట్ థీం వున్న థ్రిల్లర్స్ బాగా ఆడుతున్నాయి. టీం అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అన్నారు

డైరెక్టర్ విజయ్ కుమార్ కొండా మాట్లాడుతూ.. ఆండ్రూ నా సినిమాలన్నిటికీ డివోపీ. ఆయన ఫస్ట్ టైం డైరెక్టర్ అవ్వడం చాలా ఆనందంగా వుంది. ఈ సినిమా ఆయన బ్లాక్ బస్టర్ కొడతారని నమ్ముతున్నాను. హారర్ థ్రిల్లర్ కి మ్యూజిక్ చాలా ఇంపార్టెన్స్ వుంటుంది. మ్యూజిక్ డైరెక్టర్‌గా అనూప్ రూబెన్స్ ని సెలెక్ట్ చేసుకోవడంతోనే సక్సెస్ సాధించినట్లయింది. శివ డిఫరెంట్ కథలు చేస్తున్నారు. టీం అందరికీ ఆల్ ది బెస్ట్' చెప్పారు.

హీరో శివ కందుకూరి మాట్లాడుతూ.. ఈ సినిమా చేయడానికి మెయిన్ రీజన్ ఆండ్రూ గారు. ఆయన కథని చెప్పి ఆ క్యారెక్టర్‌ని నేను చేయగలని అనడం నాకు చాలా కాన్ఫిడెన్స్ ఇచ్చింది. ఈ సినిమాలో ఒక డార్క్ సైడ్ వుంది. ఈ సినిమాలో అండర్ కరెంట్ ఎమోషన్ చాలా స్ట్రాంగ్‌గా వుంది. ఖచ్చితంగా ఇది డిఫరెంట్ మూవీ అవుతుంది. ఈ సినిమాకి పనిచేసిన అందరికీ బూస్ట్ ఇస్తుంది. ఆండ్రూ గారు ఇలాంటి మరెన్నో డిఫరెంట్ కథలు తీస్తారని కోరుకుంటున్నాను. 'బూమరాంగ్' త్వరలోనే ప్రేక్షకుల ముందుకు వస్తోంది. మీరంతా థియేటర్స్ చూసి సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను'అన్నారు.

డైరెక్టర్ ఆండ్రూ బాబు మాట్లాడుతూ.. నేను కెమెరామెన్‌గా ఎన్నో సినిమాలు చేశాను. డైరెక్షన్ చేయాలని కోరిక ఎప్పటినుంచో ఉండేది. నేను డిఓపి కాకముందు డైరెక్షన్ డిపార్ట్మెంట్ లోనే వర్క్ చేశాను. కరోనా సమయంలో చాలా కథలు రాశాను. అందులో ఫస్ట్ సెలెక్ట్ చేసిన కథ 'బూమరాంగ్'. ఈ కథ చెప్పినప్పుడు ప్రవీణ్ గారు ఇమ్మీడియట్‌గా ఒప్పుకున్నారు. ఈ స్క్రిప్ట్ చాలా బాగా వచ్చింది. ఇది మెసేజ్ ఓరియెంటెడ్ సైకలాజికల్ థ్రిల్లర్. ఈవెంట్‌కి వచ్చిన దామోద ప్రసాద్‌గారికి విజయ్ గారికి అందరికీ థాంక్యూ' అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ మాట్లాడుతూ.. ఆండ్రూ గారు నేను కలిసి చాలా సినిమాలకి వర్క్ చేశాం. తను చాలా పాషనేట్ టెక్నిషియమ్. ఈ సినిమాని అద్భుతమైన టేకింగ్‌తో తీశారు. శివ చాలా చక్కగా నటించారు. ఇది చాలా మంచి థ్రిల్లర్. అందరికీ ఆల్ ది బెస్ట్' అన్నారు

నిర్మాత డా. ప్రవీణ్ రెడ్డి వూట్ల మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా కర్మ సిద్ధాంతం ఆధారంగా తీశాం. ఆండ్రూ గారి సినియారిటీ బాగా కలిసొచ్చింది. శివ గారు చాలా సపోర్ట్ చేశారు. అనూప్ రూబెన్స్ గారు అద్భుతమైన మ్యూజిక్. టీం అంతా బావుంటేనే సినిమా సాఫీగా వెళ్తుంది. ఈ సినిమాకి అందరూ మంచి గా హార్డ్ వర్క్ చేశారు కాబట్టే అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది. సినిమాకి మీ అందరి సపోర్ట్ కావాలని కోరుకుంటున్నాను'అన్నారు.



WALL POSTER
CINEMA

NANI
PRESENTS

COURT
STATE vs A NOBODY

PRODUCED BY PRASHANTI TIPIRNENI WRITTEN & DIRECTED BY RAM JAGADEESH
CO-PRODUCER DEEPTHI GANTA DOP DINESH PURUSHOTHAMAN MUSIC VIJAI BULGANIN ART VITHAL KOSANAM EDITOR KARTHIKA SRINIVAS R
EXECUTIVE PRODUCER S. VENKATARATHNAM (VENKAT) LINE PRODUCER PRASHANTH MANDAVA SCREENPLAY RAMJAGADEESH - KARTHIKEYA SREENIVASS - VAMSIDHAR SIRIGIRI
LYRICS PURNACHARY COSTUME DESIGNER SUMAIAH TABASSUM CO DIRECTOR RAMANA MADHAVARAM MARKETING FIRST SHOW PRO VAMSI SHEKAR
DIRECTION TEAM NAGARJUNA GADDE - MANI HANUMANTHU - VAMSIDHAR SIRIGIRI - KARTHIKEYA SREENIVASS - SATYA N BEJJANKI - THUMMALA UPAMANUE RAJA - DHARMATEJA K

MAR 14TH 2025
IN THEATRES WORLDWIDE

సూపర్ హీరో తేజ సజ్జా 'మిరాయ్' ఆగస్టు 1న

యంగ్‌స్టార్ సూపర్ హీరో తేజ సజ్జా దేశంలో సూపర్ హీరో స్టయిల్ రీడిఫైన్ లక్ష్యంతో ఉన్నారు. హను-మాన్ సినిమా పాన్ ఇండియా అఖండ విజయంతో దూసుకుపోతున్న తేజ, తన నెక్స్ట్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'మిరాయ్' తో మరోసారి అందరినీ అలరించబోతున్నారు. ఈ పాన్-ఇండియా యాక్షన్-అడ్వెంచర్ చిత్రంలో తేజ సజ్జా సూపర్ యోధ పాత్రను పోషిస్తున్నాడు, ఈ పాత్ర సూపర్ హీరో స్టయిల్‌లో ఎక్సయిటింగ్, డైనమిక్‌గా వుండబోతోంది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న మిరాయ్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు.

ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రం ఆగస్టు 1న ప్రపంచవ్యాప్తంగా 8 వేర్వేరు భాషలలో 2D మరియు 3D ఫార్మాట్లలో గ్రాండ్‌గా విడుదల కానుందని మేకర్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. రక్షా బంధన్, స్వాతంత్ర్య దినోత్సవ సెలవులు దగ్గరగా వస్తున్నందున మిరాయ్ ఫెస్టివల్ స్పిరిట్‌ని క్యాపిటలైజ్ చేసుకోవడానికి సిద్ధంగా ఉంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో, తేజ సజ్జా మంచు పర్వత శిఖరాల మధ్య నిలబడి, ఒక కర్రను పట్టుకుని, ఇంటెన్స్‌గా చూస్తున్నట్లు కనిపిస్తుంది. ఈ ఒక్క పోస్టర్‌లోనే సినిమా గ్రాండియర్ స్పష్టంగా కనిపిస్తుంది.

మిరాయ్‌లో అద్భుతమైన తారాగణం వుంది, రాకింగ్ స్టార్ మనోజ్ మంచు విలన్ పాత్రలో కనిపించనున్నారు. ఈ పాత్ర మెమరబుల్‌గా వుండబోతోంది. తేజ సజ్జా సరసన రితికా నాయక్ కథానాయికగా నటించింది.

తేజ సజ్జా అంకితభావం, కృషి ఈ చిత్రం ప్రోమోలలో స్పష్టంగా కనిపిస్తాయి. సూపర్ యోధ పాత్రకు ప్రాణం పోసేందుకు తేజ చాలా హార్డ్ వర్క్ చేశారు. డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని మిరాయ్ గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే చిత్రంగా మలుస్తున్నారు. స్క్రీన్ పై పూర్తిగా కొత్త ప్రపంచాన్ని సృష్టించారని ప్రమోషనల్ మెటీరియల్‌లో కూడా స్పష్టంగా కనిపిస్తుంది.

కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రఫీని అందిచడంతో పాటు డైలాగ్స్ రాస్తున్న మణిబాబు కరణంతో కలసి స్క్రీన్‌ప్లే రాశారు. గౌరహరి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్ శ్రీ నాగేంద్ర తంగాల, సహ నిర్మాత వివేక్ కూచిభొట్ల. సుజిత్ కుమార్ కొల్లి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.



పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో సందీప్ కిషన్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

మజాకా ఫ్యామిలీ అంతా కలసి ఎంజాయ్ చేసే సినిమా

హీరో సందీప్ కిషన్

మజాకా ఫస్ట్ టైం మీరు చేస్తున్న కామెడీ రోల్ అనుకోవచ్చా?

కామెడీ సినిమాలు గతంలో చేశాను. బీరువాలో నా క్యారెక్టర్ కి ఫుల్ లెంత్ కామెడీ టింజ్ వుంటుంది. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ కామెడీ సినిమానే కానీ అందులో నా క్యారెక్టర్ టెన్షన్‌లో వుంటుంది. మజాకా మాత్రం నేను చేసిన ఫుల్ లెంత్ కామెడీ ఎంటర్టైనర్. క్యారెక్టర్ చాలా ఎనర్జిటిక్‌గా వుంటుంది.

రావు రమేష్ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?

చాలా బాగా అనిపించింది. మా కెమిస్ట్రీ చాలా నేచురల్‌గా వర్క్ అవుట్ అయ్యింది. ఆయన చాలా మంచి సినిమాలు చేశారు. ఈ సినిమా కూడా నటుడిగా ఆయకి ఇంకా రెస్పెక్ట్‌ని తీసుకొస్తుందని నమ్ముతున్నాను.

ఇందులో మీ క్యారెక్టర్ గురించి చెప్పండి ?

నా క్యారెక్టర్ పేరు కృష్ణ. నేను నాన్న ఒకే ఇంట్లో బ్యాచిలర్స్ గా బ్రతుకుతుంటాం. మమల్ని ఎవరూ పండగలకి పబ్బాలకి పిలవరు. కలిసి తాగిపోడిపోయే తండ్రి కొడుకులంగా కనిపిస్తాం. సినిమాలో చాలా సర్ ప్రైజ్ లు వుంటాయి. చాలా ఫన్ ఎంటర్ టైన్మెంట్ వుంటుంది. మజాకా క్లీన్ కామెడీ ఎంటర్ టైనర్. లాఫ్ రైడ్ గా వుంటుంది.

ఫాదర్ సన్ ఎమోషన్ వున్న సినిమా చేయడనికి కారణం ?

నా గత నాలుగు సినిమాలు సీరియస్ టోన్ లో వుంటాయి. ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ చేయాలనే మజాకా చేశాను. దీనికి త్రినాధ్ రావు, ప్రసన్న కలసి రావడం లక్కీగా కుదిరింది. ఇప్పటివరకూ రాని కాన్సెప్ట్ ఈ సినిమాలో వుంది. ఇది ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. అందరూ కలసి చూడదగ్గ సినిమా చేయాలనే ఉద్దేశంతో చేసిన సినిమా ఇది.

30వ మైల్ స్టోన్ చేరుకోవడం ఎలా అనిపిస్తోంది ?

15 ఏళ్లలో ముప్పై సినిమాలు. ఇది వెరీ ఇంట్రస్టింగ్ ఎడ్వంచరస్ జర్నీ. నేను ప్రేమించిన వృత్తికి పూర్తి అంకిత భావంతో నా కుటుంబం కంటే సినిమాకి ఎక్కువ ప్రాధాన్య ఇస్తూ ముందుకు వెళుతున్నాను. ఈ ప్రయాణంలో మంచి కథలని, ఎంతో మంది కొత్త దర్శకులని, న్యూ ట్యాలెంట్ ని పరిచయం చేశాననే ఆనందం వుంది.

మీకు డ్రీమ్ మూవీస్ ఉన్నాయా ?

నాకు పిరియాడిక్ సినిమాలు ఇష్టం. రాబిన్ హుడ్ లాంటి సినిమా చేయాలని వుంది. రాబిన్ హుడ్ కథని ఫాంటసీ ఎలిమెంట్ తో చేయాలనే కోరిక ఎప్పటినుంచో వుంది. అలాగే రాంజాన లాంటి లవ్ స్టోరీ చేయాలని వుంది.

అన్షు గారిని తీసుకోవాలనే ఛాయిస్ ఎవరిది ?

డైరెక్టర్, ప్రసన్న గారిది. నేను సంగీత గారు లాంటి యాక్టర్ అనుకున్నాను. అయితే డైరెక్టర్, ప్రసన్న మంచి ఆలోచన చెప్పారు. అసలు అన్షు లాంటి అమ్మాయిని రావు రమేష్ గారు ఎలా ప్రేమిస్తారు ? అక్కడే ఇందులో కామెడీ పండుతుందని చెప్పారు. అదే అద్భుతంగా వర్క్ అవుట్ అయ్యింది.

రీతు వర్మ గురించి ?

రీతు ఈ సినిమాకి ఒక ఫ్రెష్ నెస్ యాడ్ చేసింది. తనకి ఇలాంటి సినిమాలు కొత్త. మా క్యారెక్టర్స్ చాలా బ్యూటీఫుల్ గా వచ్చాయి.

త్రినాథ్ రావు నక్కిన గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?

త్రినాథ్ రావు గారు నాకు ఎప్పటినుంచో ఇష్టం. ఆయన ఫస్ట్ సినిమా మేము వయసుకు వచ్చాం బ్యూటీఫుల్ ఫిల్మ్. అప్పటి నుంచి ఆయన నాకు ఇష్టం. ఆ కథని ఇప్పుడు చెప్పినా జనం చూస్తారు. త్రినాథ్ గారి సినిమా గ్రామర్ తెలుసు. సీన్ ని ఎలా తీస్తే పండుతుందో తెలిసిన డైరెక్టర్. అందుకే వరుసగా బ్లాక్ బస్టర్స్ కొడుతున్నారని భావిస్తున్నాను.

ఇందులో మీకు ఇష్టమైన డైలాగ్ ఏమిటి ?

ఇందులో ఖుషి రిఫరెన్స్ సీన్ వుంది. నడుం చూసి నాన్న షేక్ అయిపోయివుంటే.. ఏమైయింది నాన్న అని అడుగుతాను. 'ఇప్పట్లో పిఠాపురం ఎమ్మెల్యే గారు అప్పట్లో ఇలాంటివి చూసి ఎంత కంగారు పడ్డారో ఇప్పుడు అర్ధమౌతుంది'అనే డైలాగ్ వుంది. అయితే డైలాగ్ సెన్సార్ అయిపోయింది(నవ్వుతూ).

నిర్మాతల గురించి ?

రాజేష్, అనిల్ గారు అంటే నాకు హోం ప్రొడక్షన్. ఒకరు అన్నయ్య, మరొకరు ఫ్రెండ్ లా వుంటారు. చాలా పాజిటివ్ గా కలసి పని చేస్తాం.

షూటింగ్ ని లైవ్ లో చూపించడం ఎలా అనిపించింది ?

షూటింగ్ ని లైవ్ లో చూపించడం అదే తొలిసారి అని తెలిసి చాలా సర్ ప్రైజ్ అయ్యాను. దీనికి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది.

విజయ్ గారి అబ్బాయి సంజయ్ సినిమా గురించి ?

షూటింగ్ స్టార్ట్ అయ్యింది. చాలా మంచి సినిమా ఇది. న్యూ ఏజ్ యాక్షన్ ఎంటర్ టైనర్. సినిమా కోసం సంజయ్ గొడ్డు చాకిరీ చేస్తున్నాడు. డే అండ్ నైట్ కష్టపడుతున్నాడు. అలాంటి ఒక ఫస్ట్ టైం డైరెక్టర్ తో వర్క్ చేయడం చాలా ఆనందంగా వుంది. ఇది తెలుగు తమిళ్ బైలింగ్వల్.

న్యూ ప్రాజెక్ట్స్ గురించి ?

సంజయ్ సినిమా నడుస్తోంది. నెట్ ఫ్లిక్స్ లో ఓ సిరిస్ వుంది. అలాగే ఫ్యామిలీ మ్యాన్ 3 రాబోతోంది.

లియోన్ జేమ్స్ మ్యూజిక్ గురించి ?

లియోన్ మ్యూజిక్ నాకు చాలా ఇష్టం. తన మ్యూజిక్ ఈ సినిమాకి ఫ్రెష్ నెస్ తీసుకొస్తుంది. బ్లాక్ బస్టర్ ఆల్బమ్ కావాలని చెప్పాను. అయితే పాటల్ని జనాల్లోకి తీసుకెళ్ళే సమయం దొరకలేదు. అయినప్పటికీ బేబమ్మ, సోమ్మసిల్లి పోతున్నావే పాటలు జనాల్లోకి ఫాస్ట్ గా వెళుతున్నాయి. సినిమా రిలీజ్ తరవాత రీచ్ మరింతా పెరుగుతుంది.


people MEDIA FACTORY
TEJA SAJJA
WORLDWIDE
IN THEATRES
FROM
AUG 1
2025
MIRĀI
SUPERYODHA
KARTHIK GATTAMNENI TG VISHWA PRASAD KRITHI PRASAD
VIVEK KUCHIBHOTLA GAUTAM REDDY MANIBABU KARANAM
GOWRA HARI SRINAGENDRA TANGALA SUJITH KUMAR KOLLI
MEGHASHYAM ANIL ANAND VAMSI SHEKAR
మిరాయ్ मिराय ಮಿರಾಯ್ மிராய் മിറൈ মিরাই 未来
TIPS The Must Have HITS

‘ఓదెల 2’ సినిమా జీవితంలో ఒకేసారి వచ్చే గొప్ప అదృష్టం

- టీజర్ లాంచ్ ఈవెంట్‌లో తమన్నా

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ‘ఓదెల 2’లో బోల్డ్ న్యూ క్యారెక్టర్ పోషిస్తున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ ‘ఓదెల రైల్వే స్టేషన్’కి సీక్వెల్ ఇది. అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ప్రతి అప్‌డేట్‌తో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. తమన్నా నాగ సాధువుగా, మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రను పోషిస్తుంది. ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో చిత్ర యూనిట్ బోట్‌లో ప్రయాణించి త్రివేణి సంగమం వద్ద నాగసాధువుల సమక్షంలో టీజర్‌ను గ్రాండ్‌గా లాంచ్ చేశారు.

టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరోయిన్ తమన్నా భాటియా మాట్లాడుతూ.. మహాకుంభమేళా జీవితంలో ఒక్కసారే వస్తుంది. ఓదెల 2 సినిమా కూడా జీవితంలో ఒకేసారి వచ్చే అవకాశం. ఈ సినిమా నాకు చాలా స్పెషల్. నిర్మాత మధు గారికి థాంక్ యూ. ఈ సినిమాతో పుణ్యం, డబ్బు రెండు కలిసి వస్తాయని భావిస్తున్నాను. మహాకుంభమేళాలో ఈవెంట్ ఇంత గ్రాండ్‌గా చేయడం మామూలు విషయం కాదు. సంపత్ గారి విజన్‌ని డైరెక్టర్ అశోక్‌గారు అద్భుతంగా తెరపైకి తీసుకొచ్చారు. ఈ సినిమా లాంచ్ అయినప్పటిని నుంచి ఎదో మ్యాజిక్ ఫీల్ అయ్యాం. సంపత్ గారితో నాలుగు సినిమాకు చేశాను. కానీ ఈ సినిమా ఎవరూ ఊహించని విధంగా వుంటుంది. అజినీష్ మ్యూజిక్ ఈ సినిమాకి సోల్. వశిష్ట పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. నా కెరీర్ లో ఇలాంటి టీజర్ లాంచ్ వన్స్ ఇన్ ఏ లైఫ్ టైమ్. త్రివేణి సంగమం మధ్యలో నిలుచుని ఈ టీజర్‌ని అందరికీ సమర్పిస్తున్నాం. అందరూ థియేటర్స్‌కి వచ్చి సినిమా చూస్తారని కోరుకుంటున్నాను’అన్నారు.

మూవీ క్రియేటర్ సంపత్ నంది మాట్లాడుతూ.. ప్రేక్షకులు, భక్తులు ఈ కార్యక్రమాన్ని లైవ్‌లో చుస్తున్నారు. ఈ విషయంలో మా నిర్మాత మధు గారికి థాంక్ యూ. పరమ శివుని ఆశీస్సులు కోసం ఇక్కడి వచ్చాం. ఈ సినిమా ఆలోచన అవకాశం ఆ దేవుడు ఇచ్చినదే అని నమ్ముతున్నాను. సినిమాని కాశీలో లాంచ్ చేయడం, టీజర్‌ని కుంభమేళాలో లాంచ్ చేయడం.. ఇదంతా ఆ శివుని దీవెనగా భావిస్తున్నాను. చాలా పాజిటివ్ ఎనర్జీని ఫీలౌతున్నాను. ఒక సినిమా టీజర్ లాంచ్ కి ఇంత భారీగా ఖర్చు చేసి ఇలాంటి అద్భుతమైన వేదిక ఏర్పాటు చేసి గొప్ప అవకాశం ఇచ్చారు. ఈ అదృష్టాన్ని ఇచ్చిన నిర్మాత మధు గారికి థాంక్ యూ. 140 సంవత్సరాలకి ఒకసారి మహాకుంభ మేళా ఎలా వచ్చిందో ఓదెల 2లాంటి సినిమాలు కూడా చాలా అరుదుగా వస్తాయి. ఓదెల2తో ఆడియన్స్‌కి పెద్ద ఎక్స పీరియన్స్ ఇచ్చే అవకాశం ఇచ్చిన నిర్మాత మధుగారికి థాంక్ యూ. కథని కంటెంట్ నమ్మి చేస్తున్న సినిమా ఇది. వశిష్ట విశ్వరూపం ఇందులో చూస్తాం. అజినీష్ గారు తన బీజీఎంతో గూస్ బంప్స్ తెప్పిస్తారు. ఆయన ఈ సినిమా చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. అశోక్ తో పదేళ్ళుగా జర్నీ వుంది. ఓదెల సినిమా తనని డైరెక్టర్‌గా పరిచయం చేయడానికే చేశాను. ఓదెల2తో తను బిగ్ డైరెక్టర్ అవుతారు. ఈ కథ తమన్నా కోసమే క్రియేట్ అయ్యింది. ఈ కథకు పూర్తి న్యాయం చేయగల యాక్టర్ తమన్నా. ఈ సినిమా ఒప్పుకున్న తర్వాత నలభై డిగ్రీల ఎండలో కూడా కాళ్ళకి చెప్పులు లేకుండా యాక్ట్ చేసింది. సినిమా ఒప్పుకున్న తర్వాత మాంసహారాన్ని మానేసింది. చాలా అంకితభావంతో పని చేసింది. అందరినీ మెస్మరైజ్ చేసింది. అమ్మోరు సినిమా చూసినప్పుడు సౌందర్య గారిని, అరుంధతి సినిమా చూసినప్పుడు అనుష్క గారిని ఎంత ఆరాధించమో అంత ఇష్టంగా తమన్నా ఈ సినిమాతో ప్రేక్షకుల హృదయాలకు దగ్గర అవ్వాలని కోరుకుంటున్నాను. అది తప్పకుండా జరుగుతుంది’ అన్నారు.

యాక్టర్ వశిష్ట మాట్లాడుతూ.. నాకు ఇది చాలా స్పెషల్ ఫిల్మ్. సంపత్ గారికి రుణపడి వుంటాను. ఆయన చాలా అద్భుతమైన మనిషి. ఓదెల టీం అంటే ఒక ఫ్యామిలీ లాంటి ఫీలింగ్. ఇందులో నా క్యారెక్టర్ మెమరబుల్‌గా వుంటుంది. తిరుపతి క్యారెక్టర్ విశ్వరూపం చూస్తారు. తమన్నాగారితో నటిచండం గ్రేట్ ఎక్స్ పీరియన్స్, మధు గారు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమా నిర్మించారు. టీం అందరికీ థాంక్. ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది’అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ అజనీష్ లోక్‌నాథ్ మాట్లాడుతూ.. కుంభమేళాలో టీజర్ లాంచ్ కావడం చాలా ఆనందంగా వుంది. ఈ సినిమా నాకు చాలా స్పెషల్. ఈ సినిమా మ్యూజిక్ మాటల్లో చెప్పలేను. మీరు థియేటర్స్ కి వచ్చి ఎంజాయ్ చేయాలి. ఈ సినిమా ప్రాసెస్ ని చాలా ఎంజాయ్ చేశాను. అందరికీ థాంక్ యూ’అన్నారు.

డైరెక్టర్ అశోక్ తేజ మాట్లాడుతూ.. నాకు ఓదెల రైల్వేస్టేషన్, ఓదెల 2 సినిమాల అవకాశం ఇచ్చిన సంపత్ నంది గారికి ఎప్పటికీ రుణపడి వుంటాను. నిర్మాత మధుగారికిమ తమన్నా గారి, అందరికీ థాంక్ యూ’అన్నారు.

నిర్మాత డి మధు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమాని కాశీలో లాంచ్ చేసిన తర్వాత మా ఎక్స్పెక్టేషన్స్ అంతకంతకు పెరిగాయి. ఈ సినిమా ఇంత అద్భుతంగా రావడానికి కారణం సంపత్ నంది స్టోరీ డైలాగ్స్ డైరెక్షన్ పర్యవేక్షణ. ప్రయరాజ్ లో టీజర్ లాంచ్ చేయడం చాలా ఆనందంగా వుంది. కుంభమేళా సమయంలో ఒక్కరు రావడానికికే సవాల్ తో కూడుకున్న సమయంలో ఇంతమందిని తీసుకొచ్చి ఎలా చేస్తారని అందరూ భావించారు. అయితే సక్సెస్ ఫుల్‌గా మా ప్రొడక్షన్ టీమ్స్, ఇక్కడ లోకల్ వారి సహకారంతో ఈవెంట్ ని గ్రాండ్ గా చేయగలిగాం. ఇది థియేటర్‌లో చూడాల్సిన మూవీ. తప్పకుండా ఆడియన్స్ థియేటర్స్‌లో చూసి పెద్ద సక్సెస్ చేయాలి’అన్నారు.

సారంగపాణి జాతకం

సమ్మర్ రిలీజ్‌కి సిద్ధం

సకుటుంబ సపరివార సమేతంగా చూడదగ్గ వినోదాత్మక చిత్రాలకి పేరొందిన శ్రీదేవి మూవీస్ పతాకంపై మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మించిన పూర్తి నిడివి హాస్య చిత్రం ‘సారంగపాణి జాతకం’ వేసవి సెలవుల్లో నవ్వులు పంచడానికి సిద్ధంగా ఉంది. ప్రియదర్శి, రూప కొడువాయూర్ జంటగా నటించిన ఈ చిత్రం నుండి ఇటీవల విడుదలైన టైటిల్ సాంగ్ ‘సారంగో సారంగా’, ‘సంచారి సంచారీ’ పాటలు ట్రెండ్ అవుతుండగా, టీజర్ లోని మాటలు, హాస్య సన్నివేశాలు అందరి దృష్టిని ఆకర్షించాయి.

‘జెంటిల్‌మన్’, ‘సమ్మోహనం’ విజయాల తర్వాత భారీ అంచనాల మధ్య మోహనకృష్ణ ఇంద్ర గంటి, శ్రీదేవి మూవీస్ కలయికలో మూడో చిత్రంగా విడుదలవ్వనున్న ‘సారంగపాణి జాతకం’ గురించి **నిర్మా త శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ...** వేసవి సెలవు ల్లో కుటుంబమంతా కలిసి వెళ్ళి చూసే పరిపూర్ణ హాస్య రస చిత్రం మా ‘సారంగపాణి జాతకం’. మా దర్శకులు మోహనకృష్ణ ఇంద్రగంటి అద్భుతంగా తీశారు. ఇటీవల విడుదలైన టీజర్‌లో ప్రేక్షకులకు మా సారంగపాణి ప్రపంచం ఎలా ఉంటుందో పరిచయం చేసాం. సినిమా చిత్రీకరణ, డబ్బింగ్ కార్యక్రమాలు సైతం పూర్తయ్యి పోస్ట్ ప్రొడక్షన్ పనులు తుది దశకు చేరుకున్నాయి. మనిషి భవిష్యత్తు చేతి రేఖల్లో ఉంటుందా? లేదా చేసే చేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు జవాబు ఇస్తూనే ఇంటిల్లిపాదిని కడుపుబ్బా నవ్వించే వినోదాత్మక చిత్రమిది. ఆద్యంతం కట్టిపడేస్తూనే, వచ్చే ఎండలకి సాంత్వనలా అందరినీ అలరిస్తుందీ సినిమా” అని అన్నారు.


NATIONAL RELEASE
sampath nandi teamworks
MADHU creations
ODELA 2
RAKO ADS
PRODUCER D.MADHU
STORY, SCREENPLAY, DIALOGUES & DIRECTION SUPERVISION SAMPATH NANDI
DIRECTOR ASHOK TEJA
DOP SOUNDAR RAJAN.S
MUSIC B.AJANEESH LOKNATH
PRO VAMSI SHEKAR
TELUGU
TAMIL
KANNADA
MALAYALAM
HINDI

నాగబంధం సెట్‌లో హీరో విరాట్ కర్ణ..

యంగ్ హీరో విరాట్ కర్ణ హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా మూవీ 'నాగబంధం'. ప్యాషనేట్ ఫిల్మ్ మేకర్ అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతోంది. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ మంచి బజ్ క్రియేట్ చేసింది.

ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ నానక్‌రామ్‌గూడ రామా నాయుడు స్టూడియోలో జరుగుతోంది. హీరో విరాట్ కర్ణ, హీరోయిన్స్ నభా నటేష్, ఐశ్వర్య మీనన్‌పై ఓ గ్రాండ్ సాంగ్‌ని షూట్ చేస్తున్నారు. ఈ సాంగ్ కోసం ఓ భారీ సెట్ నిర్మించారు.

మ్యూజిక్ డైరెక్టర్ అభే ఓ బ్లాక్ బస్టర్ నెంబర్‌ను కంపోజ్ చేశారు. కాలభైరవ, అనురాగ్ కులకర్ణి, మంగ్లీ తమ ఎనర్జిటిక్ వోకల్స్ ఆలపించిన ఈ సాంగ్‌కి కాసర్ల శ్యామ్ అద్భుతమైన లిరిక్స్‌ని రాశారు. కొరియోగ్రాఫర్ గణేశ్ ఆచార్య మాస్టర్ డ్యాన్స్ మూమెంట్స్ ఇందులో స్పెషల్ ఎట్రాక్షన్‌గా వుండబోతున్నాయి. మెస్మరైజింగ్ డ్యాన్స్ మూమెంట్స్‌తో ఈ సాంగ్ అలరించబోతోంది. 'ది సీక్రెట్ ట్రెజర్' అనే ట్యాగ్‌లైన్‌తో 'నాగబంధం' ఒక ఎపిక్ అడ్వెంచర్‌గా రూపుదిద్దుకుంటోంది. అభిషేక్ నామా కథ, స్క్రీన్‌ప్లే రెండింటికీ తనదైన విజన్‌ను తీసుకువస్తున్నారు. NIK స్టూడియోస్ ఆధ్వర్యంలో కిషోర్ అన్నపురెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని లక్ష్మీ ఐరా, దేవాన్ష్ నామా గర్వంగా సమర్పిస్తున్నారు.

ఈ చిత్రంలో విరాట్ కర్ణ హీరో, నభా నటేష్, ఐశ్వర్య మీనన్ హీరోయిన్స్, జగపతి బాబు, రిషభ్ సహానీ, జయప్రకాష్, జాన్ విజయ్, మురళీ శర్మ, అనసూయ, శరణ్య, ఈశ్వరిరావు, జాన్ కొక్కిన్, అంకిత్ కొయ్య, సోనియా సింగ్, మాథ్యూ వర్గీస్, జాసన్ షా, బి.ఎస్.అవినాష్, బేబి కియరా కీలక పాత్రల్లో నటించారు.

పాన్ ఇండియన్ ఫిల్మ్ నాగబంధం ఒక పురాణ ఇతిహాసాల నుంచి తీసుకున్న కథాంశాన్ని మిళితం చేస్తూ పద్మనాభస్వామి, పూరీ జగన్నాథ దేవాలయాల వద్ద ఇటీవల కనుగొనబడిన గుప్త నిధుల నుంచి ప్రేరణ పొంది, ఆధ్యాత్మిక సాహసోపేతమైన ఇతివృత్తాలతో వుంటుంది. ఈ పవిత్ర స్థలాలను రక్షించే నాగబంధం పురాతన ఆచారాలపై దృష్టి సారించి, భారతదేశంలోని విష్ణు దేవాలయల చుట్టూ ఉన్న రహస్యాన్ని నాగబంధంలో అద్భుతంగా ప్రజెంట్ చేస్తున్నారు.

ఈ చిత్రం అసాధారణమైన నిర్మాణ విలువలు, అత్యాధునిక విఎఫ్ఎక్స్ హై - ఆక్టేన్ అడ్వెంచర్‌కి ప్రామిస్ చేస్తోంది. ఈ చిత్రానికి సౌందర్ రాజన్ ఎస్ డీవోపీగా పనిచేస్తున్నారు. అభే సంగీత దర్శకుడు. కళ్యాణ్ చక్రవర్తి డైలాగ్స్ రాయగా, ఆర్‌సీ ప్రణవ్ ఎడిటర్, అశోక్ కుమార్ ప్రొడక్షన్ డిజైనర్, స్క్రిప్ట్ డెవలప్‌మెంట్ శ్రా1, రాజీవ్ ఎన్ కృష్ణ. నాగబంధం 2025లో తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో ఏకకాలంలో పాన్ ఇండియా లెవల్‌లో విడుదల కానుంది.



శ్రుతిలయ సీల్ వెల్ కార్పొరేషన్- కళాకారుల ఐక్యవేదిక సమక్షంలో ప్రముఖ నటీమణి, దర్శకురాలు విజయనిర్మలగారి జయంతి సందర్భంగా ప్రముఖ రచయిత దర్శకులు జంధ్యాల గారి 75 సం.ల వజ్రోత్సవ సంచిక ఆవిష్కరణతో పాటు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడికి విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డ్ 2025ని బహుకరించారు. నవరసరాయ డాక్టర్ నరేష్ వికె సమక్షంలో అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. హీరో మంచు విష్ణు, శివబాలాజీ, పవిత్ర లోకేష్, జంధ్యాల అన్నపూర్ణ, శ్రీలక్ష్మీ, ప్రదీప్, సాయినాథ్‌తో పాటు అనేక మంది ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొనారు.

విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డ్ తీసుకోవడం గర్వంగా ఫీలౌతున్నాను: బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి

విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డ్ గ్రహీత డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. సభకు నమస్కారం. జంధ్యాల గారి పుస్తక ఆవిష్కరణలో పాల్గోవడం చాలా ఆనందంగా వుంది. అలాగే నేను విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డ్ తీసుకోవడం చాలా సంతోషంగా వుంది. కృష్ణగారు రియల్ సూపర్‌స్టార్. విజయనిర్మలగారు ఆడ పులి. అత్యధిక సినిమాలు తీసిన మహిళా దర్శకురాలిగా రికార్డ్ సృష్టించారు. వారి పేరుమీద ఈ అవార్డ్‌ని తీసుకోవడం గర్వంగా ఫీలౌతున్నాను. ఇలాంటి అవార్డ్ నాకు అందించిన నరేష్‌గారు ధన్యవాదాలు. నరేష్‌గారు గ్రేట్ సన్, వారి అమ్మగారి పేరుమీద ఈ అవార్డ్‌ని కొనసాగించడం చాలా ఆనందంగా వుంది. జంధ్యాల గారికి నేను ఏకలవ్య శిష్యుడిని. ఆయన సినిమాలు చూస్తూ కామెడీ టైమింగ్ నేర్చుకున్నాను. ఈ రోజు నేను కామెడీ పండిస్తున్నానంటే ఆ క్రెడిట్ జంధ్యాలగారికి దక్కుతుంది. నవ్వుద్వారా ప్రజలు దగ్గరైనందుకు గర్వంగా ఫీలౌతున్నాను. ఇంకా పీక్స్ రాలేదని భావిస్తున్న తరుణంలో 2025లో సంక్రాంతి వస్తున్నాం లాంటి ఓ హాస్య ప్రధానమైన సినిమాతో దేవుడు ఓ అద్భుతమైన సినిమా ఇచ్చాడు. అందరికీ థాంక్ యూ' అన్నారు.

నవరసరాయ డాక్టర్ నరేష్ వికే మాట్లాడుతూ.. సభకు నమస్కారం. ఒక ఆలయానికి ధ్వజస్థంభం వుంటుంది. అది సూపర్ స్టార్ కృష్ణగారు. ఆయన నా జీవితానికి దేవుడు. నాకు ఇద్దరు గురువులు.. అమ్మ విజయనిర్మలగారు, జంధ్యాలగారు. లవ్ స్టోరీ రైట్స్ తీసుకొని నాతో సినిమా చేయాలని అమ్మ, కృష్ణగారు భావిస్తుంటే.. జుంధ్యాలగారు నరేష్‌ని నాకు ఇవ్వండని అడిగితే వాళ్ళ సినిమాని పక్కన పెట్టి నన్ను జంధ్యాల గారి చేతిలో పెట్టారు. అది వారికి జంధ్యాలగారిపై వున్న నమ్మకం. మేము మద్రాస్‌లో వుండేవాళ్ళం. తెలుగు ఒత్తులు సరిగ్గా పలికేవి కావు. జంధ్యాలగారు డబ్బింగ్ చూసి అమ్మగారితో చాలా అందంగా ఓ మాట చెప్పారు. నరేష్ డబ్బింగ్ చెబితే పది సినిమాలు వస్తాయి. బాలుగారు డబ్బింగ్ చెబితే పదికాలాల పాటు ఉంటాడు అన్నారు. కేవలం నటన నేర్పించడమే కాదు భాషని నేర్పించిన గురువు జంధ్యాలగారు. జంధ్యాల గారు, విజయనిర్మలగారు నా కెరీర్ ఓ పదేళ్ళు ముందుకు తీసుకెళ్ళి ఎన్నో మరపురాని సినిమాలు అందించి ఒక స్టార్‌డమ్‌ని తీసుకొచ్చారు. వజ్రోత్సవం అన్నప్పుడు రెండేళ్ళుగా ఓ ఆలోచన చేశాం. జంధ్యాలగారిపై ఓ పుస్తకం రాయాలని భావించాం. రచయిత సాయినాథ్ తోటపల్లిగారు ఆ భాద్యత తీసుకోవడానికి ముందుకు వచ్చారు. ఈ పుస్తకం కోసం అనేక మైళ్ళు తిరిగి 40మంది ప్రముఖులని ఇంటర్వ్యూ చేసి ఈ పుస్తకాన్ని తయారు చేశారు. వయసురిత్యా ఇది జంధ్యాలగారి వజ్రోత్సవం. రచయితగా 50 ఏళ్ళు పూర్తి అయ్యింది. ఇది అద్భుతమైన సందర్భం. జంధ్యాల గారి వజ్రోత్సవ సంచిక పుస్తకం ఆవిష్కరణ, 46 చిత్రాలకు దర్శకత్వం వహించిన ఏకైక మహిళా దర్శకురాలు అమ్మ విజయనిర్మల గారి జయంతి ఉత్సవాలు జరుపుకోవడం ఆనందంగా వుంది. ఎవరికీ సినిమా అవకాశం అడగొద్దు. అది వచ్చినప్పుడు వస్తుందనే జంధ్యాల గారి మాటని నేను వేదంలా పాటించాను. అయితే అనిల్ రావిపూడిని మనం ఎందుకు కలసి సినిమా చేయకూడదని అడిగాను. హాస్యం పాదరం లాంటింది. హాస్య పండించే సత్తా వున్న దర్శకులు వందలో ఒకరో ఇద్దరో వుంటారు. ఈ తరంలో అనిల్ రావిపూడి. అనిల్ రావిపూడికి విజయకృష్ణ సిల్వర్ క్రౌన్ 2025 అవార్డు పురస్కారం అందజేయడం చాలా సంతోషంగా వుంది. సంక్రాంతికి వస్తున్నాం మేము కలసి చేసిన మొదటి సినిమా కావడం నా అదృష్టం. అనిల్‌ని చూస్తే జంధ్యాల గారు గుర్తుకు వస్తారు. అమ్మ బర్త్ డేతో పాటు పవిత్ర బర్త్‌డే కూడా ఈ రోజు రావడం ఆనందంగా వుంది. ఇవన్నీ కలిపి ఓ వేడుకలా జరుపుకోవడం ఆనందంగా వుంది. ఈ వేడుకకు వచ్చిన ప్రతిఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు'అన్నారు.

తెలంగాణా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. ప్రముఖ సినీ నటి దర్శకురాలు స్వర్గీయ విజయనిర్మల గారి జయంతి సందర్భంగా యువ రచయిత దర్శకులు అనిల్ రావిపూడి గారికి విజయకృష్ణ సిల్వర్ క్రౌన్ 2025 అవార్డుని పురస్కారం అందజేయడం చాలా సంతోషం. అవార్డు అందుకుంటున్న అనిల్ రావిపూడిగారికి నా శుభాకాంక్షలు. అదేవిధంగా స్వర్గీయ జంధ్యాల గారి 75వ జయంతి సందర్భంగా వజ్రోత్సవ సంచికని నా చేతుల మీదగా ఆవిష్కరించడం గౌరవంగా భావిస్తున్నాను. సినీ కళామ తల్లికి సేవ చేసిన ఇద్దరు ప్రముఖుల సేవలను గుర్తు చేసుకుని వేడుకను ఏర్పాటుచేసిన నిర్వాహకులకు నా అభినందనలు. విజయనిర్మలగారు 200 సినిమాల్లో నటించడమే కాకుండా 44 సినిమాలకు దర్శకత్వం వహించిన మహిళా దర్శకురాలిగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించడం వారి ప్రతిభకు నిదర్శనం. వారు తెలుగు బిడ్డ కావడం మన తెలుగుజాతికి గర్వకారణం, ఆదర్శం. మరో గొప్ప దర్శకుడు జంధ్యాల గారు తన సినిమాల్లో అందరినీ నవ్వించిన హాస్యబ్రహ్మ. ఎన్ని బాధలు ఉన్నా కాసేపు జంధ్యాల గారి సినిమాలు చూస్తే అన్ని మర్చిపోయి హాయిగా నవ్వుకుంటారు. హైదరాబాద్‌తో తెలుగు చిత్ర పరిశ్రమకు విడదీయరాని అనుబంధం ఉంది. తెలంగాణ ప్రభుత్వం స్వర్గీయ గద్దర్ గారి పేరు మీద కళాకారులకు అవార్డులు ఇవ్వాలని నిర్ణయించడం చాలా సంతోషం. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు వారికి అండదండలు అందిస్తున్న పెద్దలకు నా ధన్యవాదాలు' అన్నారు

హీరో మంచు విష్ణు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఎంత సాయం చేసినా కృతజ్ఞత లేని రోజుల్లో నరేష్ గారిని తలచుకుంటూ ఈ వేడుక జరగడం ఆనందంగా వుంది. ఇది మా తరం భావితరం నేర్చుకోవాల్సిన పద్దతి. పెద్దలని గుర్తుపెట్టుకొని గౌరవించుకోకపోతే భావితరానికి భవిష్యత్ కష్టం. అనిల్ రావిపూడి గారికి కంగ్రాట్స్. అందరికీ థాంక్ యూ'అన్నారు.

జంధ్యాల వజ్రోత్సవ సంచిక రచయిత సాయినాథ్ తోటపల్లి మాట్లాడుతూ.. జంధ్యాల గారు నాకు గురువు. నేను ఈ స్టేజ్ మీద ఉన్నానంటే కారణం ఆయనే. జంధ్యాలగారిని అమితంగా ప్రేమించే మనిషి మా నరేష్. జంధ్యాల గారిపై నరేష్ ఆరాధనకు హ్యాట్సప్' అన్నారు. **రచయిత సత్యానంద్ మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. జంధ్యాల నాకు ఎంతో ఆప్తుడు. కలిసి ఎన్నో సినిమాలు చేశాం. అలాంటి జంధ్యాలకి మా నరేష్ ఇంత గొప్ప కార్యక్రమం చేయడం ఆనందంగా అనిపించింది. ఎపుడూ నవ్వుతూ నవ్వించే మనిషి జంధ్యాల. నేను ఎప్పుడైనా బాధపడ్డాను అంటే ఆయనలేరని తెలిసినప్పుడు. తర్వాత ఆయన ఎప్పుడు వున్నాడని ఆయన సినిమాలు చుసినపుడల్లా సంతోషంగా ఫీలౌతాను. తను ఎక్కడున్నా ఇక్కడ వునట్లే అనిపిస్తాడు. ఆయనని తలచుకుంటూ ముగిస్తున్నాను. థాంక్ యూ సో మచ్' అన్నారు. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది.

శబ్దం సినిమా తప్పకుండా థియేటర్స్‌లో చూడండి

- ప్రీరిలీజ్ ఈవెంట్‌లో నేచురల్ స్టార్ నాని

'వైశాలి'తో సూపర్‌హిట్‌ని అందించిన హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళగన్‌లు రెండోసారి మరో ఇంట్రస్టింగ్ సూపర్‌నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ 'శబ్దం' కోసం చేతులు కలిపారు. 7%+% ఫిల్మ్స్ శివ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సిమ్రాన్, లైలా, లక్ష్మీ మీనన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ తో సినిమాపై క్యురియాసిటీ పెంచాయి. ఈ సినిమా ఫిబ్రవరి 28న ఆంధ్రాలో ఎన్ సినిమాస్, నైజాంలో మైత్రి డిస్ట్రిబ్యూషన్ ద్వారా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. నేచురల్ స్టార్ నాని చీఫ్ గెస్ట్ గా హాజరైన ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది.

ప్రీరిలీజ్ ఈవెంట్ లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ.. ఆది నాకు 'నిన్ను కోరి' సినిమా నుంచి ఫ్రెండ్. ఆ తర్వాత ఇంకా ఎక్కువ క్లోజ్ అయ్యారు. ఇప్పుడైతే ఫ్యామిలీ అయిపోయాడు. తనకి చాలా మొహమాటం. ఎప్పుడు ఏదీ అడగడు. ఫస్ట్ టైం 'శబ్దం' గురించి ఇక్కడికి రమ్మని అడిగాడు. ఈ సినిమాపై తను ఎందుకు అంత కాన్ఫిడెంట్ గా ఉన్నాడో నాకు తెలుసు. ఈ సినిమా ఆల్రెడీ చూశాను. ఇది టెక్నికలీ చాలా రోజుల తర్వాత చూసిన టాప్ నాచ్ ఫిల్మ్. సినిమాలో సర్ ప్రైజ్ అయిన విషయాలు చాలా వున్నాయి. సౌండ్ ఒక వెపన్ అని ఒకరకమైన కొత్త యాంగిల్ ని సినిమాలో చూపించారు. సౌండ్ మిక్సింగ్ టీం అందరికీ హ్యాట్సప్. నాకు వైశాలి పాటలు చాలా ఇష్టం. తమన్ గారి టాప్ ఆల్బం అది. 'శబ్దం'లో పాటలు కూడా చాలా నచ్చాయి. సినిమాని చాలా గ్రిప్పింగ్ గా తీశారు. ఇలాంటి ఐడియాని కన్విన్స్ గా చెప్పాలంటే పెద్ద పని. ఒక మంచి టీం ఐడియాని నమ్మి చేసినప్పుడు మాత్రమే అది సాధ్యపడుతుంది. ఈ విషయంలో 'శబ్దం' బ్రిలియంట్. ఈ సినిమాని చాలా ఎంజాయ్ చేశాను. ఎమోషనల్ గా చాలా హై ఇస్తుంది. హారర్ సినిమా చూసి కళ్ళల్లో నీళ్ళు తిరుగుతాయని ఎప్పుడూ అనుకోలేదు. మంచి కథ ఎమోషన్ వున్న హారర్ సినిమా ఇది. ఫిబ్రవరి 28న అందరూ చూడండి, ముఖ్యంగా హారర్ ఫిలిమ్స్ ని ఇష్టపడే వారైతే పదిమంది ఫ్రెండ్స్ తో కలసి వెళ్ళండి. చాలా ఎంజాయ్ చేస్తారు. ఇది థియేటర్స్ లో ఎక్స్ పీరియన్స్ చేయాల్సిన సినిమా. అందరూ థియేటర్స్ లో చూసి ఆదికి,ఈ టీంకి మంచి బ్లాక్ బస్టర్ ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. థాంక్ యూ 'అన్నారు.

హీరో ఆది పినిశెట్టి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. షార్ట్ నోటీస్‌లో పిలిచినా కూడా వచ్చి ఈ అకేషన్‌ని గ్రేస్ చేసిన మా బాబాయ్ నానికి థాంక్ యూ. ఇలాంటి కొత్త సినిమా చేసినప్పుడు ఆడియన్స్‌కి రీచ్ అవ్వాలంటే నాని లాంటి స్టార్ సపోర్ట్ కావాలి. 'శబ్దం' జర్నీ 16 ఏళ్ల క్రితం మొదలైయింది. వైశాలి లేకపోతే 'శబ్దం' వుండేది కాదు. మా డైరెక్టర్ అరివళగన్ కి థాంక్ యూ. వైశాలి ఇప్పుడు చూసిన రిలవెంట్‌గా వుంటుంది. కథలో వున్న నిజాయితీ అది. అదే నిజాయితీతో శబ్ధం తీశాం. చాలా మంది హారర్ సినిమా ఎందుకు చేయాలి అన్నారు. వైశాలి సినిమా కూడా హారర్. అది నా కెరీర్ స్పెషల్ మూవీ. అలాగే శబ్ధం సినిమా కూడా స్పెషల్ మూవీ అవుతుందని కోరుకుంటున్నాను. తమన్ ఈ సినిమాకి ఇంపార్టెంట్ పర్సన్. విజువల్‌కి తగిన మ్యూజిక్ ఇచ్చారు. టెక్నికల్ గా ఈ సినిమా చాలా అద్భుతంగా వుంటుంది. టెక్నికల్ టీం అందరికీ థాంక్ యూ. ఇందులో సిమ్రాన్ గారు లైలాగారు అందరి పాత్రలు చాలా బ్యూటీఫుల్‌గా వుంటాయి. మంచి కథ ఎమోషన్‌తో వస్తున్న హారర్ సినిమా ఇది. ఫిబ్రవరి 28న రిలీజ్ కాబోతోంది. అందరు హారర్ ఫ్యాన్స్‌కి ఈ సినిమా చాలా చాలా నచ్చుతుందని కోరుకుంటున్నాను. అందరికీ థాంక్ యూ' అన్నారు.

దర్శకుడు అరివళగన్ మాట్లాడుతూ.. నాని గారికి థాంక్ యూ. ఈ కథని నమ్మిన నిర్మాతలకి ధన్యవాదాలు. వైశాలి పెద్ద కమర్షియల్ హిట్ అయ్యింది. అది వాటర్ బ్యాక్ డ్రాప్‌లో వున్న కథ. ఆది నేను మళ్ళీ సినిమా చేయాలని అనుకున్నప్పుడు సౌండ్‌ని హారర్ థీంగా తీసుకోవాలని అనుకున్నాం. సౌండ్‌ని విజువైలైజ్ చేసి హారర్ క్రియేట్ చేయడం ఛాలెంజ్‌గా అనిపించింది. తమన్ నా బెస్ట్ ఫ్రెండ్. విజువల్ కంటే పదిరెట్లు ఎక్కువ ఇంపాక్ట్ వున్న మ్యూజిక్ ఇచ్చారు. తన మ్యూజిక్‌తో సినిమాకి ప్రాణం పోశారు. లిరిక్ రైటర్ రామజోగయ్య శాస్త్రిగారికి థాంక్ యూ. చాలా చక్కని లిరిక్స్ రాశారు. నాకు తెలుగు సినిమా చాలా ఇష్టం. తెలుగు ఆడియన్స్‌ని దృష్టి పెట్టుకునే ఈ సినిమా చేశాం. మంచి థియేటర్ ఎక్స్ పీరియన్స్ వున్న సినిమా ఇది. కంటెంట్ వున్న సినిమాని ఆడియన్స్ ఇష్టపడుతున్నారు. ఈ సినిమా కూడా అందరికీ నచ్చుతుందనే నమ్మకం వుంది'అన్నారు.

దర్శకుడు దేవా కట్టా మాట్లాడుతూ... ఆదితో వన్ ఇయర్‌గా ట్రావెల్ చేస్తున్నాను. తను ఎక్స్ లెంట్ యాక్టర్. తను ప్రతి క్యారెక్టర్‌కి ఒక డిగ్నిటీ తీసుకొస్తారు. ఈ సినిమా గ్లింప్స్ చూసినప్పుడే అద్భుతం అనిపించింది. హాలీవుడ్ స్థాయిలో వుంది. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను'అన్నారు.

సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి మాట్లాడుతూ.. నాని గారు అడుగుపెట్టారంటే విషయం వుంటుంది. ఆది గారి కథల ఎంపిక విభిన్నంగా వుంటుంది. డైరెక్టర్ అరివళగన్, తమన్ మంచి ఫ్రెండ్స్. వారికి మంచి ట్రావెల్ వుంది. ఇందులో నాలుగు పాటలు రాశాను. ఇందులో చిత్ర గారు పాడిన పాట నాకు చాలా ఇష్టం. ఆ పాట కోసం ఎదురుచూస్తున్నాను. మంచి కంటెంట్ వున్న సినిమా ఇది. తప్పకుండా గొప్ప విజయం సాధిస్తుందనే నమ్మకం వుంది'అన్నారు.

మైత్రీ డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. వైశాలీ సినిమాని చాలా ఎంజాయ్ చేశాం. అది వాటర్ అయితే ఇది సౌండ్. ఈ సినిమా చూశాం. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. డాల్బి ఎట్మాస్ వున్న థియేటర్స్ చూడండి. గొప్ప ఎక్స్ పీరియన్స్ వుంటుంది. ఆడియన్స్ థియేటర్స్ లో చూసి సినిమాని బ్లెస్ చేస్తారని కోరుకుంటున్నాను.

మెన్షన్ హౌస్ మల్లేష్

బంగారి బంగారి సాంగ్

శ్రీనాథ్ మాగంటి, గాయత్రి రమణ, సాయి కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రలలో బాల సతీష్ దర్శకత్వంలో కనకమేడల ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజేష్ నిర్మిస్తున్న సినిమా 'మెన్షన్ హౌస్ మల్లేష్'. ఇప్పటికే విడుదలలై ఈ సినిమా ఫస్ట్ లుక్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది.

తాజాగా హీరో అడివి ఈ సినిమా ఫస్ట్ సింగిల్ బంగారి బంగారి సాంగ్‌ని లాంచ్ చేశారు.

మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి ఈ పాటని లవ్లీ మెలోడీగా కంపోజ్ చేశారు. హరిణి ఇవటూరి సోల్ ఫుల్ వోకల్స్ ప్లజెంట్‌గా వుంది. సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ అద్భుతంగా వున్నాయి. ఈ సాంగ్‌లో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ చాలా బ్యూటీఫుల్ గా వుంది.

ఈ చిత్రానికి ప్రముఖ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సురేష్ బొబ్బిలి మ్యూజిక్ అందిస్తున్నారు. అమ్మముత్తు డీవోపీ కాగా, గ్యారీ BH ఎడిటర్ బాధ్యతలు నిర్వహించారు. త్వరలోనే ఈ మూవీ థియేటర్స్ లోకి రానుంది.

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క లాంచ్ చేసిన 23 టైటిల్

మల్లేశం, 8 A.M. మెట్రో చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు రాజ్ ఆర్ నిజమైన సంఘటనల నుండి ప్రేరణ పొందిన మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ '23'తో వస్తున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమాని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. "23"కి సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీని నిర్వహించగా, మార్క్ కె రాబిన్ సంగీతం అందించారు. స్పెషల్ స్క్రీనింగ్ సందర్భంగా, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క ఈ చిత్రం సున్నితమైన, ఆలోచింపజేసే సంఘటనల చిత్రీకరరించిన తీరుని చూసి చలించిపోయారు. అర్థవంతమైన సంభాషణను ప్రేరేపించే సామర్థ్యాన్ని గుర్తించి, కళాత్మక నైపుణ్యాన్ని ఆయన ప్రశంసించారు. డిప్యూటీ సీఎం టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్లను కూడా ఆవిష్కరించారు. ఫస్ట్ లుక్ పోస్టర్ మంటల్లో చిక్కుకున్న బస్సును, మంటల్లో చిక్కుకున్న వ్యక్తులను, ప్రాణాల కోసం తీవ్రంగా పరిగెత్తుతున్న ప్రజలను చూపిస్తుంది. ఇది గోనె సంచులలో బంధించబడిన వ్యక్తులను కూడా చూపిస్తోంది. "మన సమాజంలో చట్టం అందరికీ సమానంగా వర్తిస్తుందా..?" అనే కోట్ ఆలోచింపచేస్తుంది.

"23" కేవలం సామాజిక వ్యాఖ్యానం కంటే ఎక్కువబీ పశ్చాత్తాపం విముక్తి యొక్క లోతైన ఇతివృత్తాలను అన్వేషించే హార్ట్ టచ్చింగ్ లవ్ స్టోరీ. ఈ చిత్రం ప్రేక్షకులను అలరించడమే కాకుండా లోతైన ఆత్మపరిశీలనను రేకెత్తించే శక్తివంతమైన, ఎమోషనల్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్‌ని అందించనుంది.

నిర్మాతలు త్వరలో సినిమా థియేటర్ విడుదల తేదీని అనౌన్స్ చేస్తారు.



వెర్సటైల్ యాక్టర్ బ్రహ్మాజీ లీడ్ రోల్‌లో ఒకరిగా ఆమని, బలగం సుధాకర్ రెడ్డి, ధన్య బాలకృష్ణ, మణి ఏగుర్ల, అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్న డార్క్ కామెడీ-డ్రామా 'బాపు'. ఈ చిత్రానికి దయా దర్శకత్వం వహిస్తున్నారు. కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అథీరా ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై రాజు, సిహెచ్ భాను ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఫెబ్రవరి 21న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా బ్రహ్మాజీ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

విశ్వంభరలో నా క్యారెక్టర్ చాలా బాగుంటుంది

- వెర్సటైల్ యాక్టర్ బ్రహ్మాజీ

బాపు జర్నీ ఎలా స్టార్ట్ అయ్యింది ? డైరెక్టర్ దయ రెండేళ్ళ క్రితం కథ చెప్పారు. పాయింట్ చాలా కొత్తగా వుంది. క్యారెక్టర్ కూడా డిఫరెంట్ గా వుంది. ఒరిజినల్ గా కనిపించే అవకాశం ఇచ్చే స్క్రిప్ట్. అయితే దీనికి బడ్జెట్ లేదు. ఎలా చేద్దామని అనే చర్చ జరుగుతున్నప్పుడు..నాకు రెమ్యునరేషన్ వద్దు. లాభాలు వస్తే కొంత మనీ ఇమ్మని చెప్పి అలా స్టార్ట్ చేశాం. తర్వాత అందరూ తగ్గించి చేయడం, లొకేషన్ లో కార్వాన్ లేకుండా అదే ఊర్లో ఉంటూ అక్కడే సర్దుకుపోవడంతో ఇది చేయగలిగాం. కథపై ఇష్టం నమ్మకంతోనే ఇది సాధ్యపడింది.

కథలో నచ్చిన ఎలిమెంట్ ఏమిటి ? చాలా యూనిక్ కాన్సెప్ట్. రైతులు ఆత్మహత్య చేసుకుంటే ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తుంది. అలా నా క్యారెక్టర్ సూసైడ్ కి ట్రై చేసినప్పుడు ఏమౌతుందనేది సినిమాలో చూడాలి.

ఆమని గారి క్యారెక్టర్ గురించి ? ఆమని గారు చాలా నేచురల్ యాక్టర్. చాలా మంచి సినిమాలు చేసిన మంచి ఆర్టిస్ట్. ఆమెతో కలిసి వర్క్ చేయడం మంచి ఎక్స్ పీరియన్స్. ఇందులో ఆమని గారి క్యారెక్టర్ స్ట్రాంగ్ గా వుంటుంది.

ఫైనల్ కాపీ చుసినప్పుడు ఏమనిపించింది ? సినిమా చాలా బావుంది. ఇప్పుడు చిన్న సినిమాలకి ఓటీటీ అవ్వడం లేదు. మా అదృష్టం .. ఈ సినిమాని హాట్ స్టార్ వాళ్ళు తీసుకున్నారు. థియేటర్ ఆడియన్స్ ఖచ్చితంగా కనెక్ట్ అవుతారు.

బలగం సుధాకర్ రెడ్డి గారి క్యారెక్టర్ గురించి ? ఆయనదే టైటిల్ రోల్. కథలో ఆయనే మెయిన్. ఆ క్యారెక్టర్ తో ఆడియన్స్ చాలా కనెక్ట్ అవుతారు.

ఈ సినిమాకి అవార్డులు ఆశిస్తున్నారా ? అవార్డులు గురించి ఆలోచన లేదు. మంచి సినిమా చేయాలనేది మా ప్రయత్నం. అవార్డ్స్ వస్తే హ్యాపీ.

సినిమాకి ఇండస్ట్రీ నుంచి ఎలాంటి సపోర్ట్ వుంది ? ఈ సినిమాకి ఇండస్ట్రీలో వున్నవారంతా హెల్ప్ చేశారు. రానా గారు ఫస్ట్ లుక్ రిలీజ్. ట్రైలర్ లాంచ్ కి అప్పటికప్పుడు పిలిచినా వచ్చారు. ఆయన ఇలాంటి చిన్న సినిమాలకి చాలా సపోర్ట్ ఇస్తారు. రష్మిక టీజర్ రిలీజ్ చేసింది. మొన్న ఈవెంట్ కి అందరూ పిలవగానే వచ్చారు. అందరి సహకరంతో ఈ సినిమా జనాల్లోకి వెళ్ళగలుగుతుంది.

బాపు మ్యూజిక్ గురించి ? ఈ సినిమాకి సాంగ్స్ చాలా హెల్ప్ అయ్యాయి. రెండు పాటలు బాగా పాపులర్ అయ్యాయి. చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది.

డైరెక్టర్ దయ గరించి ? దయ చాలా మొండి డైరెక్టర్. విన్నట్లు నటిస్తాడు కానీ వినడు. ఆయనకి అనిపించింది చేస్తాడు.(నవ్వుతూ) తనలో చాలా క్లారిటీ వుంది. డైరెక్షన్ మీద పట్టుంది. చాలా నాలెడ్జ్ వున్న పర్సన్.

బాపు సినిమాకి వచ్చిన బెస్ట్ కాంప్లిమెంట్ ? ఇప్పటివరకూ సినిమా చూసి ప్రతిఒక్కరూ చాలా బావుందని ఫోన్ లు చేస్తున్నారు. జనరల్ ఆడియన్స్ చాలా బాగా కనెక్ట్ అవుతున్నారు. డైరెక్టర్ చంద్రశేఖర్ యేలేటి గారికి సినిమా చూపించాను. ఆయనకి చాలా నచ్చింది.

ఈ సినిమాని చాలా మంది బలగంతో పోల్చుతున్నారు ? అది మంచిదే కదా. అందులోనూ బలగం సుధాకర్ గారు వుండటంతో ఆ పోలిక మరింతగా వస్తోంది. అయితే బలగం సినిమాకి దీనికి ఏ మాత్రం పోలిక లేదు. ఆ కథ వేరు.. ఈ కథ వేరు.

మీకు డ్రీమ్ రోల్ ఉందా ? సూపర్ డీలక్స్‌లో విజయ్ సేతుపతి చేసిన క్యారెక్టర్ చాలా ఇష్టం. ఆలాంటి క్యారెక్టర్స్ వస్తే చేయాలని వుంది.

మీ సినిమాల ఎంపిక ఎలా వుంటుంది? కథ బావుండాలి. అందులో నా పాత్ర బావుండాలి. ప్రతి సినిమాతో ఎదో కొత్తదనం వుండాలి. అలాంటి కొత్త ప్రయత్నంతో చేసిన సినిమా బాపు.

మీకు ఫేవరేట్ జానర్ ? ఎమోషనల్ క్యారెక్టర్స్ చాలా ఇష్టం. ఎమోషనల్ గా డెప్త్ వున్న సినిమాలు చేయడానికి ఇష్టపడతాను.

కొత్త ప్రాజెక్ట్స్ గురించి ? చిరంజీవి గారి విశ్వంభరలో ఓ క్యారెక్టర్ చేశాను. తరుణ్ భాస్కర్‌తో ఓ సినిమా చేస్తున్నాను. అలాగే రాజ్ తరుణ్‌తో ఓ సినిమా. సిద్దు జొన్నలగడ్డ జాక్‌లో ఓ క్యారెక్టర్ చేశాను.

మ్యాడ్ స్క్వేర్ టీజర్ విడుదల..

'మ్యాడ్'కి రెట్టింపు వినోదాన్ని పంచనున్నట్లు టీజర్ తో హామీ ఇచ్చిన 'మ్యాడ్ స్క్వేర్'! బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్‌గా 'మ్యాడ్ స్క్వేర్'ను ప్రకటించి నప్పటి నుండి, సినీ ప్రియు లంతా ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'లడ్డు గానీ పెళ్లి', 'స్వాతి రెడ్డి' పాటలు ఆకట్టుకోవడంతో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఇప్పుడు ఆ అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లేలా 'మ్యాడ్ స్క్వేర్' నుంచి టీజర్ విడుదలైంది. అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న 'మ్యాడ్ స్క్వేర్' టీజర్ ఈరోజు విడుదలైంది. విడుదలైన నిమిషాల్లోనే ఈ టీజర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ వేసవికి 'మ్యాడ్ స్క్వేర్', ప్రేక్షకులకు మరిచిపోలేని వినోదాన్ని పంచనుందని టీజర్‌తో స్పష్టమైంది.

మ్యాడ్ సినిమాలో తనదైన ప్రత్యేక శైలి హాస్య సన్నివేశాలు, ఆకర్షణీయమైన కథనంతో ఎంతో పేరు తెచ్చుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఈ సీక్వెల్ తో మరోసారి నవ్వుల విందుని అందించబోతున్నారు. మొదటి భాగంలో తమ అల్లరితో నవ్వులు పూయించిన నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ మరియు విష్ణు ఓఐ (లడ్డు).. 'మ్యాడ్ స్క్వేర్'లో అంతకుమించిన అల్లరి చేయబోతున్నారు. టీజర్ లో వారి అల్లరి, పంచ్ డైలాగ్ లు కడుపుబ్బా నవ్విస్తున్నాయి.

సప్తగిరి పెళ్లి కాని ప్రసాద్ ఫస్ట్ లుక్ రిలీజ్



సప్తగిరి హీరోగా అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వంలో ఓ అవుట్-అండ్-అవుట్ ఎంటర్టైనర్ రూపొందుతోంది. ఈ చిత్రాన్ని విజన్ గ్రూప్ కు చెందిన కె.వై. బాబు, థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మిస్తున్నారు. చాగంటి సినిమాటిక్ వరల్డ్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఈ చిత్రాన్ని ప్రఖ్యాత నిర్మాణ సంస్థ దిల్ రాజు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ (%హాఎజ%) విడుదల చేస్తుంది. టైటిల్, ఫస్ట్ లుక్ తో సహా ఈ చిత్రానికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన అప్‌డేట్‌లను మేకర్స్ రివిల్ చేశారు. ఈ సినిమా పెళ్లి కాని ప్రసాద్ అనే టైటిల్ పెట్టారు. ఇది ఐకానిక్ బ్లాక్‌బస్టర్ మల్లీశ్వరిలో విక్టరీ వెంకటేష్ క్యారెక్టర్ ని గుర్తు చేస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్ సప్తగిరి పాత్ర హ్యూమర్ నేచర్ ని హైలైట్ చేస్తూ డిఫరెంట్ ఎక్స్ ప్రెషన్స్ ని ప్రెజెంట్ చేస్తోంది. ఈ పోస్టర్ హిలేరియస్ డిజైన్ ఈ చిత్రం హై ఎంటర్టైన్మెంట్ తో ఉంటుందని సూచిస్తుంది.

ఈ చిత్రానికి సుజాత సిద్ధార్థ్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు. మధు ఎడిటర్. ప్రియాంక శర్మ కథానాయికగా నటించారు, మురళీధర్ గౌడ్, లక్ష్మణ్ , అన్నపూర్ణమ్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మార్చి 21న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు.

తకిట తధిమి తందాన

యూత్ ఫుల్ ఎంటర్టైనర్

తెలంగాణా రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ చేతుల మీదుగా "ఫస్ట్ లుక్ పోస్టర్" ఆవిష్కారం జరుపుకుని, భాజపా అగ్రనేత - కేంద్రమంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా టీజర్ విడుదల జరుపుకున్న యూత్ ఫుల్ అండ్ థాట్ ఫుల్ ఎంటర్టైనర్"తకిట తధిమి తందాన" ట్రైలర్ యూనిట్ సభ్యుల చేతుల మీదుగా లాంచ్ అయ్యింది. ఈ చిత్రంపై ఇప్పటికే ఏర్పడిన అంచనాలు మరింత పెరిగేలా ట్రైలర్ ఉండడం విశేషం!! "మర్డర్" ఫేమ్ ఘన ఆదిత్య - కొత్తమ్మాయి ప్రియ జంటగా.. రాజ్ లోహిత్ దర్శకత్వంలో ఎల్లో మ్యాంగో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై.. చందన్ కుమార్ కొప్పుల నిర్మించిన "తకిట తదిమి తందాన" చిత్రం ఈనెల 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. సినెటేరియా మీడియా వర్క్స్ ఆధ్వర్యంలో విడుదల కానున్న "తకిట తధిమి తందాన" రాజ్ లోహిత్ ప్రతిభకు అద్దం పడుతుందని, జల్సాల కోసం అప్పులు చేస్తే పరిణామాలు ఎలా ఉంటాయో వినోదాత్మకంగా చూపించామని నిర్మాత చందన్ కుమార్ కొప్పుల పేర్కొన్నారు.

చిత్రాంజలి

25 YEARS

Universal talkies

సంస్కృతి నిలయమ్

Home of Art & Culture

chitranjali2@gmail.com
universaltalkiesyt@gmail.com
sanskrithinilayam@gmail.com

90596 48415

మజాకాతో నా కెరీర్ హయ్యస్ట్ నెంబర్స్ వస్తాయనే నమ్మకం వుంది

- ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో సందీప్ కిషన్

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ మోస్ట్ ఎవైటెడ్ 30వ చిత్రం 'మజాకా' ఇప్పటికే హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేసింది. ధమాక బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత త్రినాధ రావు నక్కిన దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఎంటర్ టైనింగ్ అండ్ ఎంగేజింగ్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. ఈ మాస్ ఎంటర్‌టైనర్ ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు, బాలాజీ గుత్తా సహ నిర్మాత. మేకర్స్ ఈ మూవీ థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు.

రావు రమేష్, సందీప్ కిషన్ తండ్రీ కొడుకులు. ఎటువంటి కట్టుబాట్లు, బాధ్యతలు లేకుండా జీవితాన్ని బ్యాచిలర్స్‌లా హాయిగా గడుపుతుంటారు. సందీప్‌కు రీతువర్మపై ప్రేమ కలుగుతుంది, అతని తండ్రి రావురమేష్ అన్షుని ఇష్టపడతాడు. దీంతో సాఫీగా వున్న వీరి జీవితం ఊహించని మలుపు తిరుగుతుంది.

ట్రైలర్ మజాకా మార్క్స్ ఎంటర్‌టైన్‌మెంట్ యొక్క గ్లింప్స్‌ని అందిస్తుంది, సినిమాలో వుండే వినోదం, ఉత్సాహాన్ని రుచి చూపిస్తుంది. త్రినాధ రావు నక్కిన నలుగురు ప్రధాన పాత్రల చుట్టూ హిలేరియస్ కథను రూపొందించారు, పుష్కలంగా హ్యూమర్‌ని క్రియేట్ చేశారు. బాలయ్య బాబు డైలాగ్స్ ట్రైలర్‌కు హ్యూమరస్ ముగింపును ఇస్తుంది.

ఇది సందీప్‌కిషన్ ఫస్ట్ ఫుల్ లెంత్ ఫన్ రోల్. తన పాత్రని అద్భుతమైన ఎనర్జీతో చేశాడు. రావు రమేష్ తండ్రిగా ఆకట్టుకునే నటన కనబరిచారు. రీతువర్మపాత్ర కూడా ఆకట్టుకుంది. సందీప్ రీతు మధ్య వచ్చే సన్నివేశాలు హైలైట్‌గా ఉన్నాయి. అన్షు పాత్ర చాలా వినోదాన్ని అందించింది.

నిజార్ షఫీ ఆకట్టుకునే విజువల్స్ అందించారు. లియోన్ జేమ్స్ ఎనర్జిటిక్ నేపథ్య సంగీతం పండుగ వాతావరణాన్నితీసుకొచ్చింది. సినిమా ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్వాలిటీలో వున్నాయి. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్షన్, పృథ్వి స్టంట్స్ ట్రైలర్ ఇంపాక్ట్ ని మరింత పెంచింది.

దర్శకుడు త్రినాధ రావు నక్కినతో కలిసి పని చేసే ప్రసన్న కుమార్ బెజవాడ కథ, స్క్రీన్ ప్లే, సంభాషణలను రూపొందించడంలో తన నైపుణ్యాన్ని చూపించారు. హిట్ ప్రాజెక్టులను క్రియేట్ చేయడంలో మంచి ట్రాక్ రికార్డ్ వున్న ఈ జంట తమ సిగ్నేచర్ స్టయిల్‌లో హ్యూమర్ అండ్ డ్రామాని బ్లెండ్ చేస్తూ మరో మరపురాని ఎంటర్‌టైనంను హామీ ఇస్తున్నారు. ఫిబ్రవరి 26న మహా శివ రాత్రికి విడుదల కానున్న ఈ సినిమాపై ట్రైలర్ భారీ అంచనాలను నెలకొల్పింది.

ట్రైలర్ లాంచ్ క్యు అండ్ ప్రెస్‌మీట్‌లో మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలు చిత్ర యూనిట్ సమాధానాలు ఇచ్చారు.

సందీప్ గారు.. ట్రైలర్ చాలా హిలేరియస్‌గా వుంది.. ఇంత వినోదం థియేటర్స్‌లో ఇవ్వడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?

మజాకా సినిమా రెండుగంటల పాటు లాఫ్ రైడ్‌గా వుంటుంది. థియేటర్స్‌లో చాలా గట్టి నవ్వులు వినిపిస్తాయి. నా కెరీర్‌లో హయ్యస్ట్ నెంబర్స్ ఈ సినిమా ఇస్తుంది. థియేటర్స్ ఫ్యామిలీస్ అంతా చూసే సినిమా ఇది. యూనిట్ అంతా మంచి ఎంటర్ టైనర్ ఇవ్వడానికి కష్టపడి పని చేశాం.ఇందులో పాటలు ఫైట్లు తప్పా... నాకు రావురమేష్‌గారికి ఈక్వెల్ స్క్రీన్ స్పెస్ వుంటుంది. ఆయన అద్భుతంగా నటించారు. ఆయన వలన కథ మరింతగా పండింది.

త్రినాథ్ గారు..
మజాకాలో వుండే మ్యాజిక్ ఏమిటి ?

నేను ప్రతి సీన్‌లో మ్యాజిక్ ఉండాలని నమ్ముతాను. నా ప్రతిసినిమాలో కూడా మ్యాజిక్ జరుగుతుంది. ఇందులో కూడా ఓ మ్యాజిక్ వుంది. అది జరిగింది. శివరాత్రి నాడు డబుల్ మ్యాజిక్ జరుగుతుంది. డబుల్ బ్లాక్ బస్టర్ అవుతుంది.

ఈ సినిమాలో బ్యూటీఫుల్ ఎమోషన్ వుంది. ఇద్దరే మగాళ్ళు వున్న ఒక ఇంట్లో ఏ రోజుకన్నా ఒక ఫ్యామిలీ ఫోటో రావాలని పడే తపనే మజాకా.

అందరూ కాసేపు తమ బాధలు మర్చిపోయి ఓ రెండు గంటల పాటు రిలాక్స్ అయి హాయిగా నవ్వుకునే సినిమా చేయడానికి ఇష్టపడతాను. ఇదే పార్ములా.

రావు రమేష్ గారు.. ఇందులో మీరు డడ్యాన్సులు చేయడం చాలా కొత్తగా అనిపిస్తోంది.. సోలో సాంగ్ వస్తే చేస్తారా ?

చేస్తాను. సినిమా అవకాశం రావడమే గొప్ప. అలాంటిది సాంగ్‌కి డ్యాన్స్ చేసే అవకాశం వస్తే ఖచ్చితంగా చేస్తాను. మజాకాలో ప్రతి సినిమా మజాతో చేశాను. ఇలాంటి సినిమా చేయడం నాకూ కొత్తే. కొత్తగా నవ్వించే అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్ యూ. ఇందులో రొమాంటిక్‌గా నటించడం చాలా సవాల్‌గా అనిపించింది. (నవ్వుతూ). ఈ సినిమాతో చాలా విషయాలు నేర్చుకున్నాను. ఇందులో ఒక ఎమోషనల్ సీన్ వుంది. అది ఐకానిక్ సీన్‌గా నిలిచి పోతుంది. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు.

అనిల్ గారు.. సందీప్ కిషన్‌కి పీపుల్స్ స్టార్ అనే టైటిల్ పెట్టడానికి కారణం ?

పీపుల్స్‌తో ఇంటరాక్ట్ అయ్యే హీరోల్లో సందీప్ వన్ అఫ్ ది బెస్ట్. ఫ్యాన్స్ ని ఇంటికి వెల్ కమ్ చేసే హీరో. తన 30వ సినిమా లక్కీగా మా సినిమా కావడం ఆనందంగా వుంది. తను వరుసగా రాయన్, కెప్టన్ మిల్లర్, భైరవ కోన ఇప్పుడు మజాకా ఇలా డిఫరెంట్ సినిమాలతో అలరిస్తున్నారు. పీపుల్స్ స్టార్ ట్యాగ్ లైన్ తనకి యాప్ట్ అనిపించింది.

హాస్య మూవీస్, ఎకే ఎంటర్ టైన్మెంట్ కంటే మించిపోతున్నట్లుగా వుంది ?

ఇద్దరు పిల్లలు వుంటే ఎవరు వృద్ధిలోకి వచ్చినా ఆనందంగా వుంటుంది. హాస్య మీద పెద్ద హిట్ వస్తే చాలా సంతోష పడతా. ఈ రెండు రెండు కళ్ళు.

హీరోయిన్ రీతూ వర్మ మాట్లాడుతూ..

అందరికీ నమస్కారం. నిర్మాతలు అనిల్ గారికి రాజేష్ గారికి థాంక్ యూ. వారితో కొలబారేట్ కావడం చాలా ఆనందంగా వుంది. నన్ను నమ్మి సినిమాలో కాస్ట్ చేసిన డైరెక్టర్ గారికి థాంక్. ఈ సినిమా ఒక జాయ్ రైడ్. సందీప్‌తో ఈ సినిమాలో పనిచేసే అవకాశం దొరికింది. సందీప్ సపోర్ట్‌ని మర్చిపోలేను. రావు రమేష్ గారితో చేసిన ఓ సీన్ ఆయన ప్రశంస మర్చిపోలేను. అన్షు గుడ్ ఫ్రెండ్. తన కంబ్యాక్ కోసం ఎదురు చూస్తున్నాను. ఈ సినిమా ఆడియన్స్ ఖచ్చితంగా చాలా ఎంజాయ్ చేస్తారు' అన్నారు

హీరోయిన్ అన్షు మాట్లాడుతూ..

అందరికీ థాంక్ యూ. ఈ సినిమా తెలుగు రీఎంట్రీ ఇవ్వడం ఆనందంగా వుంది. ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్ యూ. సందీప్, రీతు, రావురమేష్ వండర్ ఫుల్ కో స్టార్స్. వారినుంచి చాలా విషయాలు నేచుకున్నాను. సినిమాలో పని చేసిన అందరికీ థాంక్ యూ' అన్నారు.

నిర్మాత రాజేష్ దండా మాట్లాడుతూ..

అందరికీ నమస్కారం. మజాకా కథ చెప్పినప్పుడు హిలేరియస్‌గా నాన్‌స్టాప్‌గా నవ్వుకున్నాను. సామజవరగమనా, భైరవకోన తర్వాత అనిల్ గారు నేను హ్యాట్రిక్ సినిమాగా ముందుకు వస్తున్నాం. ఫస్ట్ కాపీ చూశాం. సినిమా అద్భుతంగా వచ్చింది. మా హీరోగారి కెరీర్‌లో హయ్యస్ట్ థియేటర్స్ పడుతున్నాయి. మంచి బిజినెస్ జరిగింది. మంచి కాస్ట్లీ సినిమా తీశాం. ప్రతిఒక్కరికీ ఈ సినిమా నచ్చుతుంది. సందీప్ రావు రమేష్ గారు పోటీపడి నటించారు. రీతు వర్మ డ్యాన్స్ అదరగొట్టింది. అందరూ సినిమా చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను'అన్నారు.

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఎనర్జిటిక్ ఫెరోషియస్ భైరవం థీమ్ సాంగ్ రిలీజ్

అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్స్, చార్ట్‌బస్టర్ ఫస్ట్ సింగిల్, టీజర్‌కి వచ్చిన ట్రెమండస్ రెస్పాన్స్‌తో 'భైరవం'మూవీపై హ్యూజ్ బజ్ నెలకొంది. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ పై కెకె రాధామోహన్ నిర్మించారు, పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించారు. ఈరోజు, మేకర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భైరవం థీమ్ సాంగ్‌ను విడుదల చేశారు. ఫిబ్రవరి 26 రానున్న మహా శివరాత్రి శుభ సందర్భంగా విడుదలైన ఈ పాట ఆధ్యాత్మిక శక్తి, డైనమిక్ ఫోర్స్ బ్లెండ్‌తో అదిరిపోయింది. శ్రీచరణ్ పాకాల వండర్, భక్తి రెండింటి కలయికతో సాంగ్ రూపొందించారు. చైతన్య ప్రసాద్ రాసిన సాహిత్యం, శివుని దైవిక సారాన్ని అందంగా ప్రజెంట్ చేసి, లోతుగా ప్రతిధ్వనించే ఎమోషన్స్ ని అందించింది.

ఈ పాటకు శంకర్ మహదేవన్ అద్భుతమైన వోకల్స్ గొప్ప శక్తిని నింపింది. బెల్లంకొండ శ్రీనివాస్ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇస్తూ, శివుని ఫియర్, స్ట్రెంత్ రెండింటినీ కనబరిచారు. అతని ఎక్స్ ప్రెషన్స్, మూమెంట్స్ డివైన్ ఎనర్జీని అందించాయి. తన పాత్ర శివ తాండవం ప్రేరణ స్ఫూర్తితో మెస్మరైజ్ చేస్తోంది. క్యారెక్టర్ ఇంటెన్స్ పవర్ అద్భుతంగా వుంది.

ఒక ఆలయం ముందు చిత్రీకరించబడిన విజువల్స్ అద్భుతంగా వున్నాయి. పాటకు ఆధ్యాత్మికతని జోడిస్తాయి. మహా శివరాత్రి ఉత్సవాలు ఇప్పటికే ప్రారంభమవుతున్నందున, ఈ పాట భైరవం పై అంచనాలను మరింత పెంచింది.

ఈ చిత్రంలో నారా రోహిత్, మనోజ్ మంచు, అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్ళై ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి డీవోపీ హరి కె వేదాంతం, ఎడిటింగ్ చోటా కె ప్రసాద్. ప్రొడక్షన్ డిజైనర్ బ్రహ్మ కడలి. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్స్ రాశారు.

భైరవం సమ్మర్ థియేట్రికల్ రిలీజ్‌కి సిద్ధంగా ఉంది.

SRI SATHYA SAI ARTS
Dr. JAYANTILAL GADA (PEN STUDIOS) PRESENTS
Pen STUDIOS
భైరవం
KK RADHAMOHAN
VIJAY KANAKAMEDALA
HARI K VEDANTAM
SRICHARAN PAKALA
BRAHMA KADALI
CHOTA K PRASAD
SATYARSHI
TOOM VENKAT
RAMACHANDRA RAGIPINDI
RAM KRISHAN
NATARAJ MADIGONDA
KOLLI RAMGOPAL CHOWDARY
A RAVI SHANKAR
VAMSI-SHEKAR
SUDHIR
PRASANNA DANTULURI
SAI PRASHANT MAGANTI
T SERIES
design ID

ఆర్య మిస్టర్ ఎక్స్

యాక్షన్-ప్యాక్డ్ టీజర్ రిలీజ్

ఆర్య, గౌతమ్ కార్తీక్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న మోఎస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ మిస్టర్ ఎక్స్. ఎఫ్ఐఆర్ సినిమాతో ఆకట్టుకున్న మను ఆనంద్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్ పై ఎస్ లక్ష్మణ్ కుమార్ నిర్మించారు. తాజాగా మేకర్స్ ఈ సినిమా టీజర్ ను విడుదల చేశారు.

ఈ టీజర్ భారతదేశ సీక్రెట్ సర్వీస్ లోని హీరోల జీవితాల గురించి ఇంటెన్స్ యాక్షన్-ప్యాక్డ్ కథనాన్ని అందిస్తుంది. మంజు వారియర్ వాయిస్ ఓవర్ మిస్ అయిన న్యూక్లియర్ డివైజ్ గురించి తెలియజేస్తుంది,"మనం దానిని భద్రపరచకపోతే, ఏ క్షణంలోనైనా ఎక్కడైనా ఎటాక్ జరగవచ్చు" అని ఆమె చెప్పడం ఉత్కంఠతని పెంచింది. ఆ డివైజ్ ట్రాక్ చేయడానికి, ఎటాక్ ని ఆపడానికి ది ఎక్స్ ఫోర్స్ – ఆర్య, గౌతమ్ కార్తీక్, శరత్ కుమార్ నేతృత్వంలోని ఎలైట్ గూఢచారుల బృందం తెరపైకి వస్తోంది. అయితే, టీజర్ టీంలో జరిగే ద్రోహాన్ని సూచించడంతో సినిమా డార్క్ సైడ్ ని ప్రజెంట్ చేస్తోంది.

ఇందులో అతుల్య రవి, రైజా విల్సన్, అనఘ హీరోయిన్లుగా నటిస్తున్నారు. దివ్యాంక ఆనంద్ శంకర్ , రామ్ హెచ్ పుత్రన్ స్క్రీన్ ప్లే రాశారు. అరుల్ విన్సెంట్ సినిమాటోగ్రఫీ అత్యద్భుతంగా ఉంది, దిబు నినాన్ థామస్ అందించిన BGM కథనాన్ని ఎలివేట్ చేసి టెన్షన్‌ని పెంచుతుంది. ఎడిటింగ్ ప్రసన్న జికె. ప్రొడక్షన్ వాల్యూస్ అద్భుతంగా వున్నాయి.

Mr. X తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో పాన్-ఇండియా చిత్రంగా విడుదల కానుంది.

లెవెన్ నుంచి 'ఇక్కడ రా' సాంగ్ రిలీజ్

నవీన్ చంద్ర హీరోగా లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వంలో రూపొందిన రేసీ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'లెవెన్'. ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై అజ్మల్ ఖాన్, రేయా హరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీని తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందించారు. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. శ్రుతిహాసన్ పాడిన 'ది డెవిల్ ఈజ్ వెయిటింగ్' సాంగ్ సెన్సేషన్ క్రియేట్ చేసింది.

తాజాగా మేకర్స్ ఈ మూవీ నుంచి ఇక్కడ రా సాంగ్ రిలీజ్ చేశారు. డి.ఇమ్మాన్ ఈ సాంగ్‌ని ఫుట్ ట్యాపింగ్ డ్యాన్స్ నెంబర్ గా కంపోజ్ చేశారు. రాకేందు మౌళి రాసిన లిరిక్స్ క్యాచీగా వున్నాయి. ఈ పాటని ఆండ్రియా జెరెమియా పాడటంతో పాటు పెర్ఫార్మ్ చేయడం విశేషం. ఈ సాంగ్‌లో ఆండ్రియా డ్యాన్స్ మూమెంట్స్ ఆకట్టుకున్నాయి.

సిల నెరంగళిల్ సిల మణిధర్గళ్' చిత్రంలో నటించిన రేయా హరి కథా నాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో 'విరుమండి' ఫేమ్ అభిరామి, 'వత్తికూచి' ఫేమ్ దిలీపన్, 'మద్రాస్' ఫేమ్ రిత్విక కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. డి.ఇమ్మాన్ సంగీతం అందిస్తుండగా, బాలీవుడ్‌లో అనుభవం ఉన్న కార్తీక్ అశోక్ సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకాంత్ ఎన్.బి ఎడిటర్. సమ్మర్‌లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

నటీనటులు: నవీన్ చంద్ర, రేయా హరి, శశాంక్, అభిరామి, దిలీపన్, రిత్విక, ఆడుకలం నరేన్, రవివర్మ, అర్జై, కిరీటి దామరాజు.

తెలుగులో విలన్ రోల్ చేయడానికి రెడీ

- మిమో చక్రవర్తి

'నేనెక్కడున్నా' సినిమాతో ప్రముఖ బాలీవుడ్ నటుడు - సీనియర్ హీరో మిథున్ చక్రవర్తి కుమారుడు మిమో చక్రవర్తి తెలుగు చిత్రసీమకు హీరోగా పరిచయం అవుతున్నారు. ఇందులో ఎయిర్ టెల్ ఫేం సషా చెత్రి హీరోయిన్. కేబీఆర్ సమర్పణలో మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి నిర్మించిన చిత్రమిది. మాధవ్ కోదాడ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ శుక్రవారం సినిమా విడుదల కానున్న సందర్భంగా మిమో చక్రవర్తి తెలుగు మీడియాతో ముచ్చటించారు.

ఆ ఇంటర్వ్యూ విశేషాలు...

మిమో చక్రవర్తి గారు... వెల్కమ్ టు టాలీవుడ్!

థాంక్యూ. ఫైనల్లీ ఫిబ్రవరి 28న 'నేనెక్కడున్నా' విడుదల కావడం సంతోషంగా ఉంది. నా చైల్డ్ హుడ్ అంతా సౌత్ మూవీస్ చూస్తూ గడిపా. ఊటీలో మా నాన్నగారికి (మిథున్ చక్రవర్తి)కి హోటల్ ఉంది. నేను అక్కడ ఉన్నాను. అందువల్ల, తెలుగు– తమిళ సినిమాలు చూస్తూ పెరిగా.

మీరు తెలుగు సినిమా చేస్తున్నారని తెలిసినప్పుడు మిథున్ చక్రవర్తి గారి రియాక్షన్ ఏమిటి?

హ్యాపీగా ఫీలయ్యారు. నువ్ 100 పర్సెంట్ ఇవ్వు' అని చెప్పారు. ఆర్టిస్టులకు, హీరో హీరోయిన్లకు భాష అనేది అడ్డు కాదు. కాకూడదు. ఇవాళ నేను తెలుగు సినిమా చేశా. రేపు అవకాశం వస్తే తమిళ, మలయాళ, పంజాబీ, భోజ్‌పురి సినిమాలు చేస్తాను. నాకు తెలుగు సినిమాలో అవకాశం రావడం పట్ల నాన్న సంతోషం వ్యక్తం చేశారు. భాష రాదని అసలు ఆలోచించవద్దని చెప్పారు.

మిథున్ చక్రవర్తి గారు మీకు ఏమైనా సలహాలు ఇచ్చారా?

ఏ పని చేసినా 100 పర్సెంట్ నిజాయతీగా చేయమని చెప్పారు. నటుడిగా మాత్రమే కాదు, వ్యక్తిగా కూడా నిజాయతీగా ఉండమని చెప్పారు. ఒకవేళ ఏదైనా పని చేయకూడదని అనిపిస్తే చేయవద్దని చెప్పారు.

జర్నలిజం మీద తక్కువ సినిమాలు వచ్చాయి. ఇందులో మీకు నచ్చిన అంశం ఏమిటి?

ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమా ఇది. కథ విన్నప్పుడు ఇందులో మహిళా సాధికారిత, మహిళా జర్నలిజం గురించి మాత్రమే చెప్పలేదు. ఇదొక సందేశాత్మక సినిమా కాదు. ఇందులో మెసేజ్ ఉంది. ఎట్ ద సేమ్ టైమ్... ఇదొక కంప్లీట్ పాప్‌కార్న్ ఎంటర్‌టైనర్. పాటలు, మంచి యాక్షన్ సీక్వెన్సులు, సన్నివేశాలు ఉన్నాయి. మహిళా జర్నలిస్టులు తమ కాళ్ళ మీద ఎందుకు నిలబడలేరు? అనే చక్కటి సందేశాన్ని ఇస్తుంది.

'నేనెక్కడున్నా' సినిమాలో మీకు అవకాశం ఎలా వచ్చింది?

నాకంటే ముందు సాషా ఛెత్రి కన్ఫర్మ్ అయ్యింది. నా ఫ్రెండ్ ఆయనకు తెలుసు. సినిమాలో నేను పోషించిన పాత్రకోసం నటులను చూస్తున్నారని తెలిసి నన్ను రికమండ్ చేశారు. అప్పుడు దర్శకుడు మాధవ్ కోదాడ ముంబై వచ్చి నాకు కథ చెప్పారు. కథ విన్న వెంటనే 'ఎస్' చెప్పాను. మంచి సందేశంతో కూడిన ఫిల్మ్ మాత్రమే కాదు... నాకు తెలుగులో మంచి డెబ్యూ అవుతుందని అనుకున్నాను.

ఇందులో హీరోగా చేశారు. ఒకవేళ విలన్ రోల్ చేసే అవకాశం వస్తే?

తప్పకుండా చేస్తాను. విలన్ క్యారెక్టర్స్ కోసం ఎదురు చూస్తున్నాను. విలన్ పాత్రలకు నేను పర్ఫెక్ట్ ఫిట్ అనుకుంటున్నాను. నటుడిగా నన్ను నేను పరిమితం చేసుకోవాలని అనుకోవడం లేదు. మంచి క్యారెక్టర్లు వస్తే కమెడియన్, సపోర్టింగ్ రోల్స్ చేయడానికి కూడా రెడీ.

దర్శకుడు మాధవ్ కోదాడ గురించి... నిర్మాతల గురించి!

మాధవ్ కోదాడ ఇంతకు ముందు కొన్ని షార్ట్ ఫిలిమ్స్ చేశారు. అయితే, ఇది ఆయన ఫస్ట్ ఫీచర్ ఫిల్మ్. దీని కోసం ఎంతో కష్టపడ్డారు. నాలుగేళ్ల ఈ సినిమా కోసం టైం ఇచ్చారు. సినిమా విడుదల వరకు వచ్చిందంటే కారణం ఆయనే. ఆయనకు కేబీఆర్ నుంచి మంచి సపోర్ట్ వచ్చింది. విక్రమ్ భట్ వంటి గొప్ప దర్శకులతో పని చేశా. వాళ్ళు నటించి చూపించేవారు. మాధవ్ కోదాడ కూడా అంతే! ఆయన సీన్ వివరించిన తర్వాత ఎలా నటించాలనేది ఆర్టిస్టులకు వదిలేస్తారు.

సినిమా జానర్ ఏమిటి? సాంగ్స్ ఎన్ని ఉన్నాయి?

థ్రిల్లర్ సినిమా కనుక ఎక్కువ సాంగ్స్ లేవు. ఒక సాంగ్ చేశా. స్టార్టింగ్ టు ఎండింగ్ థ్రిల్ ఇస్తుంది. ఎండింగ్ ట్విస్ట్ జట్కా ఇస్తుంది. ఫస్ట్ టైం నేను కథ విన్నప్పుడు ఆ ట్విస్ట్ ఊహించలేదు. మెసేజ్ కూడా బావుంటుంది.

తెలుగులో మీ నాన్నగారు నటించిన సినిమాలు చూశారా? ఆయనతో మీరు ఎలా ఉంటారు?

హిందీ సినిమా 'ఓ మై గాడ్'ను తెలుగులో 'గోపాల గోపాల'గా రీమేక్ చేశారు కదా! ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దేవుడి పాత్ర చేశారు. అందులో నాన్న నటించారు. ఒరిజినల్, రీమేక్... రెండు సినిమాలు చూశా. ప్రజెంట్ ప్రభాస్ గారి 'ఫౌజీ' సినిమాలో నటిస్తున్నారు. ఫాదర్ అండ్ సన్ కంటే స్నేహితులుగా ఉంటాం. బయట జనాలకు ఆయన సూపర్ స్టార్. కానీ, నాకు నాన్న. ప్రాక్టికల్ ఫాదర్ అని చెప్పాలి.

తెలుగులో మీకు ఇష్టమైన హీరోలు? మీ నెక్ట్స్ సినిమాలు?

పవన్ కళ్యాణ్, ప్రభాస్, దళపతి విజయ్ అంటే ఇష్టం. రజనీకాంత్ అన్నా ఇష్టమే. మిగతా స్టార్ హీరోలు అందరితో సినిమాలు చేయాలని ఉంది. విక్రమ్ భట్ దర్శకత్వంలో పదమూడేళ్ల క్రితం చేసిన హిట్ ఫిల్మ్ 'హాంటెడ్' సీక్వెల్ చేస్తున్నా. నెట్‌ఫ్లిక్స్ కోసం 'ఖాకి' వెబ్ సిరీస్ సీజన్ 2 చేస్తున్నాను.


SRI LAKSHMI VENKATESWARA CINEMAS
SUDHAKAR CHERUKURI PRESENTS
RAW STATEMENT OF THE PARADISE
3.3.25
A SRIKANTH ODELA CINEMA
AN ANIRUDH MUSICAL
HAPPY BIRTHDAY
NATURAL STAR NANI
THE PARADISE



BIG MOVIEMAKERS LTD

KARMA HAS NO MENU
YOU GET SERVED WHAT YOU DESERVE

MY3 arts

ANU EMMANUEL SHIVA KANDUKURI
VENNALA KISHORE VIVA HARSHA

బూమరాంగ్

KARMA NEVER LEAVES YOU

WRITTEN & DIRECTED BY
ANDREW BABU

PRODUCED BY
LONDON GANESH-PRAVEEN REDDY VOOTLA

MUSIC **ANUP RUBENS** EDITOR **KOTAGIRI VENKATESHWARA RAO**

Introducing
Prasanth Varma

LYRICS **RAMAJOGAYA SASTRY, SREE MANI, KRISHNA** ART DIRECTOR **KRK KIRAN** ADDITIONAL STORY **VARAPRASAD MADDA**
DIALOGUES **SRAVAN KUMAR BANDI** ADDITIONAL DIALOGUES **A. RAJAN** COSTUME DESIGNER **SAILUSHA ARE** ADDITIONAL SCREENPLAY **SHADAB AHMAD, A. RAJAN**
CHOREOGRAPHY **AJJU-BABA** EXECUTIVE PRODUCER **SHANI SALMON** CREATIVE PRODUCER **NADEEM UDDIN** PRO **VAMSI-SHEKAR**
PUBLICITY DESIGNS **DHANI AELAY** LINE PRODUCER **SITHARA FILMS**